



బుధవారం 1 ఏప్రిల్ 2026 పేజీలు : 16


## జిల్లా ప్రైవేట్ జిల్లా స్కూల్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా పీజే సాబు కుమార్

**ఖానాపూర్ మార్చి 31 (ప్రజా జ్యోతి )** నిర్మల్ జిల్లా ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ కార్యవర్గంలో ఉపాధ్యక్షుడిగా పీ.జే.సాబు కుమార్ ఇటీవల జరిగిన జిల్లా ప్రైవేట్ స్కూల్ పాఠశాలల అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్ గౌడ్ పడాల ప్రభాకర్ రావులు ప్రకటించడం పట్ల ఖానాపూర్ ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కార్యవర్గం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు ఎన్నికల్లో జిల్లా ఉపాధ్యక్షుడిగా ఖానాపూర్ పట్టణంలోని కేరళ మోడల్ స్కూల్ కరస్పాండెంట్ పి.జె. సాబు కుమార్ ప్రకటించా రు ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ తమపై నమ్మకంతో ఇచ్చిన పదవిని



ప్రైవేటు పాఠశాల యజమాన్యా సమస్యల పట్ల జిల్లా కార్యవర్గానికి చేదోడు వాదోడుగా ఉంటూ కలిసి పని చేస్తానని అన్నారు

## సీఎం సభ స్థలాన్ని పరిశీలించిన ఆదిలాబాద్ డిసిసి అధ్యక్షు డు డా నరేష్ జాదవ్

**బజార్ హత్నూర్, మార్చి 31, (ప్రజా జ్యోతి)**



ఈ నెల 6 న బజార్ హత్నూర్ మండలం పిప్రి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్య మం త్రి రేవంత్ రెడ్డి ఉ ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క పర్య టన సందర్భంగా సభా స్థలా న్ని పరిశీలించిన ఆదిలాబాద్ డిసిసి అధ్యక్షులు డా నరేష్ జాదవ్ ఉ బోత్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్, ఆయ నతోపాటు జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నరసయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏ లేటి అశ్విన్ రెడ్డి, ఇచ్చోడ మా ర్కెట్ చైర్మన్ కొమురం కోటేష్, జిల్లా సర్పంచుల ఫోరం అధ్య క్షులు ఆసిఫ్ ఖాన్, జిల్లా కాం గ్రెస్ ప్రధాన కార్యదర్శి మల్యా ల కరుణాకర్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి లోలపు పో శెట్టి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి లక్ష్మా రెడ్డి,ఇచ్చోడ మండల అధ్యక్షులు నారా యణ రెడ్డి, బద్దం పురుషోత్తం రెడ్డి గారు,బజార్ హత్నూర్ మండల అధ్యక్షులు జల్కెపాం దురంగ, బోథ్ మాజీ మార్కె ట్ చైర్మన్ మల్లెపూల సత్య నా రాయణ, బోత్ నియోజకవర్గ మైనారిటీ చైర్మన్ ముస్తఫా, కాంగ్రెస్ నాయకులు కార్యకర్త లు ఉన్నారు.

### శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై

# కఠిన చర్యలు

**హనుమాన్ జయంతి సంద ర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా**

**పోలీస్ అధికారులందరూ పటిష్టమైన చర్యలు చేపట్టాలి డయల్ 100 కాల్స్ కు త్వరితగతిన స్పందించాలి**

**బెట్టింగ్, జూదం, మట్కా, గంజాయి లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.**

**నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ నితిక పంత్**



**మార్చి 31, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి : ప్రజా జ్యోతి :----**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం జిల్లా ఎస్పీ నితిక పంత్ జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ నీతిక పంత్ మాట్లాడుతూ... ప్రతీ కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు.

## ప్రజలకునీటి కష్టాలు తీర్చుకున్నా సర్పంచ్ కావుడే తులిసిరామ్

**కెరమెరి మార్చి 31:ప్రజా జ్యోతి**



కెరమెరి మండల కేంద్రంలోనిప్రభూ త్వము చేపట్టిన “99రోజులు కార్యక్రమములోని భాగంగా అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి సవర్కెడ గ్రామపంచాయతీ ఉన్న తాగునీటి బోరింగ్ చేతి పంపు కొన్ని రోజులు పని చేయడంలేదు గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు,ఈ విషయాన్ని గ్రామస్తులు సర్పంచ్ కు దృష్టికి తీసుకెళ్లాగా వారు వెంటనే స్పందించారు సర్పంచ్ ప్రత్యేక చొరవ తీసుకొని వెంటనే చెడిపోయిన బోరింగ్ చేతి పంపు తక్షణమే మరమ్మత్తులు చేపట్టించి వేసవి కాలం ప్రజలకు తాగునీటికష్టాలను ఇబ్బంది లేకుండ చూడడమే.....ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ముందుకు వెళ్తామని గ్రామ అభివృద్ధి దిశగా పనిచేయడమేప్రజలవెంటే ఉంటా మని వివరించారు,దీంతో గ్రామస్తులు సర్పంచ్ గారికి అభినందనలు తెలియజేశారు

## వసతి గృహ విద్యార్థులకు మెరుగైన విద్యనందించండి

ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మార్మాట్



# ప్రజా పాలన ప్రతిబింబించేలా గ్రామసభలు

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క జూన్ 2 నుంచి 'ఇందిరమ్మ జీవిత బీమా' అమలు**

**ప్రభుత్వ పథకాలపై గ్రామాల్లో విస్తృత ప్రచారం కల్పించాలి**

**కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో ఉప ముఖ్యమంత్రి భట్టి ఆ దేశం**





**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 31, (ప్రజా జ్యోతి)** ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి బింబించేలా గ్రామ సభలను నిర్వహిం చాలని ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుంచి 'ప్రజాపాలన ప్రగతి ప్ర ణాళిక 99 రోజుల కార్యక్రమం' అమలుపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృ ష్ణారావుతో కలిసి జిల్లా కలెక్ట ర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వ హించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్య మంత్రి మాట్లాడు తూ జూన్ 2 నుంచి ప్రతిష్టాత్మ కమైన 'ఇందిరమ్మ జీవిత బీమా' పథకాన్ని ప్రారంభించను న్నట్లు ప్రకటించా రు. గ్రామ స భలే ప్రజా వేదికలు రాష్ట్ర వ్యా ప్తంగా నిర్వహించే గ్రామసభ ల్లో ప్రజలకు అందించే సమా చారం ఏకరూపంగా ఉండాలని, ప్రభుత్వ ఉద్దేశం వివరించ డంలో ఎటువంటి లోపాలు ఉండకూడదని డిప్యూటీ సీ ఎం స్పష్టం చేశారు. ఈ సభల ను ముఖ్యమంత్రి సందేశంతో ప్రారంభించి, వార్డు సభ్యుల నుంచి ఎంపీలు, మంత్రుల వరకు అందరినీ భాగ స్వాము లను చేయాలని సూచించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ, గిరిజ న రైతులకు ఉచిత పంపు సెట్ల వంటి పథకాల లబ్ధిదారుల వివరాలను గ్రామాల్లో చదివి వినిపించాలని, లబ్ధిదారుల అనుభవాలను ప్రజలతో పం చుకోవాలని చెప్పారు. విద్యా, ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి ప్ర భుత్వ పాఠశాలల్లో చదివే ద్యార్థులకు అల్పాహారంతో పాటు పాలు లేదా రాగిజావ అందించేందుకు ప్రభుత్వం తీ సుకుంటున్న చర్యలను ప్రజలకు వివరించాలని భట్టి విక్ర మార్క తెలిపారు. సాంస్కృతిక శాఖ కళాకారుల ద్వారా ప్ర భుత్వ పథకాలపై గ్రామాల్లో విస్తృత ప్రచారం కల్పించాలని, ప్రజల్లో ప్రభుత్వంపై భరో సా కల్పించేలా అధికారులు క్షే త్రస్థాయిలో పనిచేయాలని ఆ దేశించారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రభుత్వం విడుదల చేసిన నిధులను సద్వినియో గం చేయాలని, ప్రగతి ప్రణాళిక అమలును కలెక్టర్లు ఎప్పటి కప్పుడు పర్యవేక్షించాలని సూచించారు.

**ఏప్రిల్ 2న రాష్ట్రవ్యాప్త సభలు**

**సీఎస్ రామకృష్ణారావు**

అనంతరం సీఎస్ రామకృష్ణా రావు మాట్లాడుతూ మార్చి 6 నుంచి 15 వరకు నిర్వహించిన పెండింగ్ ఫైళ్ల పరిష్కారం, పారిశుద్ధ్య కార్యక్రమాలకు విశేష స్పందన లభించిందని, అదే స్ఫూర్తితో ఏప్రిల్ 2న రాష్ట్ర వ్యాప్తంగా గ్రామసభలు నిర్వ హించాలని కలెక్టర్లను ఆదేశించారు. గ్రామసభలతో పాటు మున్సిపాలిటీల్లో వార్డు సభ లు కూడా నిర్వహించి, ప్రజల నుంచి వచ్చే అభిప్రాయాలను రికార్డు చేయాలన్నారు. సాగు లో నూతన పద్ధతులు, పంట మార్పిడి, ఆర్గానిక్ ఫార్మింగ్‌పై రైతులకు అవగాహన కల్పిం చాలని పేర్కొన్నారు. ఈ వీడి యో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్ట ర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఐటీడీఏ పీఓ యు వరాజ్ మర్మట, డీఆర్డీఏ పీడీ రవీందర్ తదితరులు పాల్గొ న్నారు.

# ప్రజల నీటి కష్టాలు తీర్చిన సర్పంచ్

**నేరడిగొండ మార్చి 31 (ప్రజాజ్యోతి):** నేరడిగొండ: మండలంలోని బొరిగాం గ్రామ పంచాయతీ పరిధిలోని సేవాదాస్ నగర్ గ్రామంలో తలెత్తిన తాగునీటి సమస్యకు సర్పంచ్ రాథోడ్ వినేష్ తక్షణమే స్పందించి గ్రామ ప్రజలకు ఉపశమనం కల్పించారు. గ్రామంలోని ఏకైక చేతిపంపు పాడైపోవడంతో సేవాదాస్ నగర్ ప్రజలు మంచినీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, చిన్నారులు దూర ప్రాంతాలకు వెళ్లి నీరు తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. వేసవి కాలం ప్రారంభమైన నేపథ్యంలో గ్రామంలో నీటి ఎద్దడి మరింత తీవ్రంగా మారింది. దీంతో గ్రామ ప్రజలు తమ సమస్యను సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయం తెలుసుకున్న బొరిగాం సర్పంచ్ రాథోడ్ వినేష్ మంగళవారం ఉదయం స్వయంగా సేవాదాస్ నగర్ గ్రామానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. అనంతరం సంబంధిత సిబ్బందిని పిలిపించి పాడైన చేతిపంపును తక్షణమే మరమ్మతు చేయించారు. పనులను దగ్గరుండి పర్యవేక్షించి తక్కువ సమయంలోనే చేతిపంపు మరమ్మతు పూర్తిచేయడంతో గ్రామ ప్రజలకు తిరిగి తాగునీటి సౌకర్యం అందుబాటులోకి




వచ్చింది. వేసవి కాలంలో నీటి కష్టాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సర్పంచ్ సంబంధిత సిబ్బందికి సూచించారు. గ్రామ ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఆయన తెలిపారు. తమ సమస్యపై వెంటనే స్పందించి నీటి కష్టాలు తీర్చిన సర్పంచ్ రాథోడ్ వినేష్‌కు సేవాదాస్ నగర్ గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు జి. గణేష్ మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

## వసతి గృహ విద్యార్థులకు మెరుగైన విద్యనందించండి

**ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మార్మాట్**





**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 31, (ప్రజా జ్యోతి)** ఆశ్రమ పాఠశా లల విద్యార్థులకు మెరుగైన విద్యనందించాలని అర్థమయ్యే రీతిలో భోధించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మార్మాట్ ఉపాధ్యాయులను ఆదేశించారు. మంగళవారం ఆదిలా బాద్ జిల్లా కేంద్రంలోని చించు ఘాట్, వన్వాట్ గిరిజన ఆశ్ర మ పాఠశాలలు, స్టార్ ఫిఫ్టీ క ళాశాలలను ప్రాజెక్ట్ అధికారి సం దర్శించారు. విద్యార్థులకు అం దిస్తున్న విద్య, వైద్యం, భోజ నంపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో ఇష్టా గోష్ఠితో మా ట్లాడుతూ ఏమైనా సమస్యలు ఉన్నాయా సమయానికి భోజనాన్ని అందిస్తున్నారా.. మెనూ ప్రకారంగా అందిస్తు న్నారా... భోజనా లు రుచిక రంగా ఉన్నా యా అని తెలుసుకొని క్లాస్ రూమ్‌లో విద్యార్థులతో ముచ్చటించి వారికి పాటలను బోధించారు. విద్యార్థులకు వండిన ఆహారాన్ని రుచిని ఆస్వాదించారు. అలాగే కంప్యూటర్ ల్యాబ్ ను పరిశీలించారు, ఐటీడీఏ పల్స్ యా ప్ పనితరుపై ఆరా తీశారు. పదవ తరగతి విద్యార్థులకు 10 0% ఉతిర్ణత వచ్చే విధంగా చదివించాలని ఉపాధ్యాయులకు తెలిపారు, పల్స్ యాప్ పై ఏమైనా సమస్య ఉంటే తమ దృష్టిలోకి తీసుకు రావాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్రతి రోజూ మెనూ ప్రకారం పోషక విలువలు గల ఆహారాన్ని అందించా లన్నారు వార్డెన్, ప్రిన్సిపల్ కు కామటీ, వంటపని వారు, శానిటరీ, మల్టీపర్పస్ వర్కర్లకు సూచించారు. సబ్జెక్టుల వారీగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలనీ అన్నారు. దోమల వలన వ్యాపించే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబల కుండా, వసతి గృహ పరిసరాలలో నిత్యం పారిశుధ్య కార్య క్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రతిరోజు వంటగది, స్టోర్ రూమ్, తాగునీరు, మరు గుదొడ్లు శుభ్రంగా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాల న్నారు. అనంతరం తరగతి గదిలో విద్యార్థులకు పాఠాలు భోదించారు. సబ్జెక్టుల వారీగా ప్రశ్నలు అడిగి తెలుసుకున్నా రు. ప్రతి విద్యార్థికి చదవ డం, రాయడం తప్పనిసరిగా రావాలని ఉపాధ్యాయులకు సూ చించారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యాయులు, ప నిచేసే వర్కర్లు సమయానికి లేనందున వారిపై ఆగ్రం వ్యక్తం చేసి సోకాసు నోటీసు జారీ చేయమని ఆదేశించారు,స్టార్ ఫిఫ్టీ కళాశాలలో సెకండ్ ఇయర్ ఎంపీసీ బైపీసీ విద్యార్థుల తో ముచ్చటించి వారి నోట్సును పరిశీలించి సిలబస్, పరీక్షల తేదీలను వివరాలను కనుగొ న్నారు. ఉన్నత విద్యా అభ్య సించుటకు కొన్ని సూచనలు చేస్తూ ఐటీలో ఏ కోర్సు, ఏ కళాశాల ఎంచు కుంటున్నారు అని విద్యార్థులను ఆరా తీశారు. వారికి తగిన కళా శాలలో ఎంచుకోవాల్సిందిగా తెలిపారు ఫస్ట్ ఇయర్ విద్యా ర్థులతో మాట్లాడుతూ ఈ విద్యాసం వ త్సరం మరింత కృషి పడి చదివి వచ్చే విద్యా సంవత్స రంలో మెరుగైన ఫలితాలను సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమాలలో పాఠశాల ప్రధా నోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అహింస, సత్యం మార్గంలో పయనించడమే భగవాన్ మహా వీరునికి ఇచ్చే అసలైన నివాళి







జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 31, (ప్రజా జ్యోతి)** అహింసా, సత్యం మార్గంలో ప యనించడమే భగవాన్ మ హావీరునికి ఇచ్చే అసలైన ని వాళి అని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. స్థానిక రాణి సతిజీ కాలనీలోని మహావీర్ భ వన్‌లో మంగళవారం భగవా న్ మహావీర్ స్వామి జన్మకళ్యాణక్ మహోత్సవం (మ హావీర్ జయంతి) వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ, జైన్ సమాజం పరిమాణంలో చిన్నదై నప్పటికీ, వారు పాటించే సూ త్రాలు దేశ ప్రగతిలో కీలక పా త్ర పోషిస్తున్నాయని కొని యా డారు. భగవాన్ మహావీరుడు బోధించిన సత్యం, అహింస అనే సూత్రాలు కేవలం జైన్ సమాజానికి మాత్రమే పరి మి తం కాదని, అవి యావత్ మా నవాళికి దిశానిర్దేశం చేస్తా యని పేర్కొన్నారు. గతంలోనూ ప్రధాన మంత్రి జైన్ సమాజం యొక్క ప్రాముఖ్యతను వివ రించారని గుర్తు చేస్తూ, ప్రతి ఒక్కరూ తమ వృత్తిలో భాగంగా పేదలకు, అట్టడుగు వర్గాలకు సేవ చేయాలని పిలుపు నిచ్చారు. ముఖ్యంగా వైద్యులు ఉచిత వైద్య శిబిరాలుని ర్వహించడం, వ్యాపారవేత్తలు పేదలకు పౌష్టికాహారం అందించడం వంటి సేవా కార్యక్ర మాల్లో భాగస్వాములు కావాలని కోరారు. మహావీర్ జయంతి రోజున అహింసను చాటి చె ప్పేలా మాంసాహార విక్రయశాలలను మూసివేయడంపై అ మలు చేసే దిశగా తన వంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇ చ్చారు. "జీవించు – జీవించని వ్వు" అనే నినాదాన్ని ప్రతి ఒ క్కరూ స్మరించుకోవాలని, మనుషులకే కాకుండా మూగ జీవాలకు, ప్రకృతికి కూడా హాని తలపెట్టకూడదని ఉద్బోధించా రు. జైన్ సూత్రాలను చిన్నత నం నుంచే పిల్లల్లో పెంపొందిం చడం ద్వారా వారు ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని ఆశా భావం వ్యక్తం చేశారు. అ నంతరం జైన్ సమాజం ప్రతి నిధులు కలెక్టర్ ను శాలువా తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జైన్ సమాజం ప్రతిని ధులు అజయ్ కుమార్ బోగ వత్, రుషభ్ కందర్, విపుల్ కందర్, ధరమ్ చాంద్ చౌదరి, భక్తులు, అధికారులు, సిబ్బంది, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాలలో ప్రాణనష్టాన్ని తగ్గించడమే లక్ష్యం





రోడ్డుపై బాధ్యతగా వెళ్లండి – క్షేమంగా ఇంటికి తిరిగి రండి

రోడ్డు భద్రతా నియమాలు పా టిస్తూ ప్రమాదాలను నివారిం చండి

**230 మంది ఆటో, టాక్సీ, లా రీ, కార్ డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య పరీక్షలు**

నిష్ణాతులైన వైద్యులచే కంటి పరీక్షల నిర్వహణ

**30 డ్రైవర్లకు ఉచితంగా కంటి అద్దాల అందజేత "అరైవ్ అలైవ్" లో భాగంగా డిఫెన్సివ్ డ్రైవింగ్ తో ప్రమా దాలను అరికట్టవచ్చు**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 31, (ప్రజా జ్యోతి)** జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమా దాలను అరికట్టేందుకు రాష్ట్ర డిజిపి డి శివధర్ రెడ్డి చే ప్రారంభించబడిన "అరైవ్ అలైవ్" కార్యక్రమం సందర్భంగా మం గళవారం మధ్యాహ్నం ఉట్నూ ర్ మండల కేంద్రంలోని హెచ్ కె జిఎన్ గార్డెన్ లో జిల్లా పోలీ సుల ఆధ్వర్యంలో ఆటో, టాక్సీ, లారీ, కార్ డ్రైవర్లకు ఉచి తంగా కంటి వైద్య పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి జిల్లా ఎస్పీ అఖిల్ మహా జన్ ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ డిఫెన్సివ్ డ్రై వింగ్ తో రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని, ప్రతి ఒక్క రూ వాహన నియమ నిబంధ నలు పాటిస్తూ ప్రమాదాల లో ప్రాణనష్టాన్ని తగ్గించవచ్చని తెలిపారు. మంచి కంటి చూ పుతో ప్రమాదాల నివారణ సాధ్యం అని తెలిపారు. ఆటో లలో ఇలాంటి అ సాంఘిక కా ర్యకలాపాలు చేయవద్దని, డ్రై వర్లకు ఎలాంటి అనుమానం ఉన్న వెంటనే డయల్ 100 ద్వారా పోలీసులకు సమాచా రం చేరవేయాలని తెలిపారు. ఈ ఉచిత కంటి పరీక్షల్లో బోథ్ చెందిన 230 మంది ఆటో, టా క్సీ, లారీ డ్రైవర్లు పాల్గొన్నట్లు తెలిపారు. వీరందరికీ నిష్ణాతు లైన కంటి వైద్యులు డాక్టర్ సం ధ్య పుష్కర్ ఆప్తమాలజీ, వై ద్య పరీక్షలను నిర్వహించిన ట్లు, జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా ప రీక్షలను పరిశీలించి, నిరుపేద 30 మంది డ్రైవర్లకు ఉచితం గా కంటి అద్దాలను ఇచ్చారు. శస్త్ర చికిత్సలు అవసరం ఉ న్నవారికి ఆదిలాబాద్ పట్ట ణంలో ఉచితంగా వైద్య సేవలు అందించనునట్లు తెలిపారు. ముఖ్యంగా ఆటోలలో టా క్సీలలో అసాంఘిక కార్యకలా పాలు జరగకుండా, గంజాయి మాదకద్ర వ్యాలు లాంటి వాటి వితరలకుండా, నిషేధిత పదా ర్థాలను, వస్తువులను, వాటిని రవాణా చేయకుండా ఉండా లని తెలిపారు. డ్రైవర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ డ్రంక్ అండ్ డ్రైవ్ చేయవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ ఉట్నూర్ ఏఎస్పీ రుత్విక్ సా యి కొట్టే, ఉట్నూర్ సీఐ ఎం ప్రసాద్, ఎస్ఐ జి విజయ్, ఇంద్రవెల్లి ఎస్ఐ ఈ సాయన్న, నార్నూర్ ఎస్సై శ్రీ సాయి, పోలీస్ అసోసియే షన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు, పో లీసు డాక్టర్ శాంతరాజ్, ఆటో డ్రైవర్లు, పాఠశాల విద్యార్థులు, సిబ్బంది తదితరులు పా ల్గొన్నారు.

## పదవీ విరమణ అనంతరం ఆ రోగ్యం పై దృష్టి సారించాలి

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ పదవీ విరమణ పొందిన అధి కారులను ఘనంగా సన్మానిం చిన జిల్లా ఎస్పీ

సుదీర్ఘకాలం సేవలందించి ప దవి విరమణ పొందిన సర్కిల్ ఇన్స్పెక్టర్, అసిస్టెంట్ సబ్ ఇ న్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అధికారులకు దంపతులతో సహా సత్కారం అధికారుల ప్రశంసలు, మన్న నలు పొంది సర్వీస్ లో ఎలాం టి రిమార్కులు లేకుండా రిటై ర్మెంట్

సిబ్బంది పోలీసు వ్యవస్థకు చే సిన సేవలు మరువలేనివి



**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 31, (ప్రజా జ్యోతి)** పదవీ విరమణ అనంతరం ఆ రోగ్యాన్ని కాపాడుకుంటూ, శే ష జీవితాన్ని కుటుం బ సభ్యు లతో ఆనందంగా జీవించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహా జన్ తెలిపారు. పదవీ విరమణ పొందిన ఇరువురు అధికారు లకు జిల్లా ముఖ్య కార్యాల యానికి ఆహ్వానించి కుటుంబ సభ్యు ల సమక్షంలో పదవీ వి రమణ కార్యక్రమాన్ని శాలువా పూల మాలతో సత్కరించి, బ హుమతి ప్రధానం చేసి సన్మా నించారు. ఉద్యోగం లో భర్త ఎ లాంటి చింతలు లేకుండా వి ధులు నిర్వర్తిం చాలంటే భార్య సహకారం ఎంతగానో ఉం టుందని, భార్యా భర్తలు ఇద్ద రిని సత్కరించడం జరిగింది. ఇరువురు అధికారులు సుదీ ర్ఘకాలం పాటు పోలీసు వ్య వస్థకు సేవలందించి ఈరోజు పదవి విరమణ పొందడంతో వారు చేసిన సేవలను పోలీసు వ్యవస్థ చిరకాలం గుర్తించు కుం టుందని అన్నారు. సంఘ విద్రోహశక్తులతో పోరాటంలో, శాంతిభద్రతల సమస్యలు తలెత్తి నప్పుడు నివారించడంలో కీలక పాత్ర పోషించిన సి బ్బంది, ఎలాంటి అనారోగ్య స మస్యలు లేకుండా, సర్వీస్ లో ఎలాంటి రి మార్కులు లేకుండా పదవీ విరమణ పొందడం గర్వకారణం.

**జాదవ్ గుణవంత్ రావ్, డిసి ఆర్బి సర్కిల్ ఇన్స్పెక్టర్**


1983 సంవత్సరంలో పోలీసు వ్యవస్థలోకి కానిస్టేబుల్ గా అడుగుపెట్టి అంచలంచలుగా 1993 సంవత్సరంలో హెడ్ కానిస్టేబుల్ గా, 2003 సం వ త్సరంలో ఏఎస్ఐ, గా 2012 సంవత్సరంలో ఎస్సైగా, 202 1 సంవత్సరంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొంది జిల్లా ఉన్నతాధికారుల ప్రశం సలు అందుకొని మంగళ వారం పదవీ విరమణ పొం దారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లో ఉన్న పోలీస్ స్టేషన్లో చురుకుగా విధులు నిర్వర్తిస్తూ అధికారుల ప్రశంసలను, మ న్ననలను పొందారు. స్వస్థలం ఉట్నూర్ మండలం ఎంథా గ్రామానికి చెందిన వ్యక్తి, ఉ ట్నూర్ మండల కేంద్రంలో స్థి రపడినారు. పోలీసు వ్యవ స్థ లో సుదీర్ఘ కాలం పాటు దాదా పు 43 సంవత్సరముల పాటు విధులు నిర్వర్తించి ఎలాంటి రి మార్కులు లేకుండా ఆరోగ్యం గా పదవి విరమణ పొందారు. వారు చేసిన సేవలకు మెచ్చి రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్స రం ఉత్తమ సేవా పథకాన్ని అందించి గౌరవించింది. ప్రస్తు తం సంవత్సరం కాలం నుండి డి సి ఆర్ బి ఇన్స్పెక్టర్ గా వి ధులు నిర్వర్తిస్తూ పదవీ విర మణ పొందారు.

**జాదవ్ లింబాజీ నాయక్ – ఏఎస్ఐ, మావల**

1989 సంవత్సరంలో పోలీసు వ్యవస్థలోకి కానిస్టేబుల్ గా అడుగుపెట్టి అంచలంచలుగా 2012 సంవత్సరంలో హెడ్ కానిస్టేబుల్ గా, 2018 సంవ త్సరంలో ఏఎస్ఐగా పదోన్న తి పొంది ప్రస్తుతం మావల పో లీస్ స్టేషన్ లో విధులు నిర్వ ర్తిస్తున్నారు. ఉమ్మడి ఆదిలా బాద్ జిల్లా లో సంఘవిద్రోహ శక్తులతో పోరాటంలో కీలక పాత్ర పోషించడం తో ప్రభు త్వం గుర్తించి సేవా పథకాన్ని అందించి గౌరవించింది. దాదా పు 37 సంవత్సరాల పాటు పోలీసు వ్యవస్థలో కొనసాగి అన్ని రకాల విధులు నిర్వర్తించి ఎలాంటి రిమార్కులు లేకుండా సర్వీస్ పూర్తిచేసుకు ని, ఆరోగ్యంగా పదవి విరమణ పొందారు. ఈ కార్యక్ర మంలో అదనపు ఎస్పీ బి సురేందర్ రావు, అదనపు ఎస్పి అడ్మిన్ పి మౌనిక, పోలీసు అసోసి యేషన్ అధ్యక్షుడు పెం చాల వెంకటేశ్వర్లు, గన్నెల సత్యనా రాయణ, సిసి కొండరాజు, జ స్వాల్ కవిత, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు ప్రత్యేక గుర్తింపు కార్డులు ఇవ్వాలి

**– ఉద్యమకారుడు కిరణ్ రెడ్డి డిమాండ్**



**నేరడిగొండ, మార్చి 31( ప్రజా జ్యోతి )** 2001 నుండి 2014 వరకు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరగని పోరాటం చేసిన ప్రతి ఉద్యమకారుడిని ప్రభుత్వం గుర్తించి, వారికి ప్రత్యేక గుర్తింపు కార్డులు జారీ చేయాలని కుమారి గ్రామానికి చెందిన ఉద్యమకారుడు కుంట కిరణ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సమితి ( టి ఆర్ ఎస్ ) ఆవిర్భావం నుండి ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొన్నామని గుర్తు చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ వేదికగా జరిగిన పోరాటాల నుండి, కరీంనగర్, వరంగల్ బహిరంగ సభల వరకు ప్రతిచోటా జై తెలంగాణ నినాదంతో ముందుకెళ్లామని వివరించారు.ఉద్యమ జ్ఞాపకాలను నెమరవేస్తూ...గతంలో జరిగిన వంటా-వార్పు, మానవహారాలు, రైలు రోకోలు, రాస్తారోకో కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నామని ఆయన తెలిపారు. ముఖ్యంగా కుమారి గ్రామం నుండి మండల కేంద్రం వరకు 100 మందితో పాదయాత్ర చేపట్టామని, రైతులతో కలిసి 500 ఎడ్లబండ్లతో నిర్వహించిన 10 కిలోమీటర్ల భారీ ర్యాలీ అప్పట్లో సంచలనం సృష్టించిందని గుర్తు చేశారు. ఉద్యమ సమయంలో నేరడిగొండ టోల్ ప్లాజా వరకు ఉచిత బస్సు ప్రయాణాలు చేసినందుకు తమపై పోలీసు కేసులు కూడా నమోదయ్యాయని, వాటికి సంబంధించిన సాక్ష్యాధారాలు తమ వద్ద ఉన్నాయని పేర్కొన్నారు.గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఎక్కడ ధూంధాం కార్యక్రమాలు జరిగినా తమ గళాన్ని వినిపించామని కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. తనతో పాటు తన గ్రామంలో సుమారు 100 మందికి పైగా నిజమైన ఉద్యమకారులు ఉన్నారని, వారందరికీ ప్రభుత్వం వెంటనే:ప్రత్యేక గుర్తింపు కార్డులు మంజూరు చేయాలి.ఇళ్ల స్థలాలు కేటాయించి, నెలవారీ పెన్షన్ సౌకర్యం కల్పించాలి.ప్రతి ఉద్యమకారుడికి రూ. 25 లక్షల వరకు టర్మ్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి.తెలంగాణ సమాజం కోసం ప్రాణాలకు తెగించి పోరాడిన వారిని గౌరవించుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన ఈ సందర్భంగా కోరారు.

## 4న ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ల ఎన్నిక

**బిజెపి, బిఆర్ఎస్ సభ్యులు ప్రమాణ స్వీకారానికి హాజర్ కానున్నారా?**




**ఖానాపూర్ మార్చి 31 (ప్రజా జ్యోతి )** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపాలిటీ లో ఈనెల 4న చైర్మన్ వైస్ చైర్మన్ల ఎంపిక నిర్వహిస్తున్నట్లు రాష్ట్రస్థాయి ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు ఈనెల 2న ప్రత్యేక సమావేశం కౌన్సిలర్లకు నిర్వహించి నాలుగున చైర్మన్ వైస్ చైర్మన్ ల ఎంపిక నిర్వహించనున్నట్లు తెలిసింది ఖానాపూర్ పురపాలక సంఘంలో 12 వార్డులకు గాను బిఆర్ఎస్ బిజెపిలకు తల నాలుగు గెలుచుకోగా అధికార కాంగ్రెస్ పార్టీ మూడు స్వతగా గెలిచి ఒక స్వతంత్ర అభ్యర్థిని పార్టీలో కలుపుకోగా నాలుగు సంఖ్య చేరింది ఇలా 12 లో తల నాలుగు వార్డులు ఉండడంతో ఎవరికి సరైన ఫోరం లేకపోవడం ఎన్నికల ఫలితాల అనంతరం క్యాంపులు నిర్వహించడం జరిగిపోయింది ఫిబ్రవరి లో మొదటిసారి ప్రమాణ స్వీకారానికి కాంగ్రెస్ ముగ్గురు కౌన్సిలర్ తో పాటు స్వతంత్ర కౌన్సిలర్ ఒకరు హాజరై ప్రమాణ స్వీకారం చేశారు బిజెపి బిఆర్ఎస్ వార్డు సభ్యులు రాకపోవడంతో ఆరోజు హాజరుకాని సభ్యుల ప్రమాణ స్వీకారం తో పాటు చైర్మన్ వైస్ చైర్మన్ ల ఎన్నిక వాయిదా పడి తిరిగి ఫిబ్రవరి 17న గడువు విధించారు తిరిగి రెండవసారి కాంగ్రెస్ సభ్యులతో పాటు స్థానిక ఎమ్మెల్యే బొజ్జు పటేల్ హాజరై ఎన్నికల అధికారులు విధించిన సమయం మేరకు వీక్షించినా తిరిగి బిజెపి బీఆర్ఎస్ కు చెందిన సభ్యులు హాజరు కాకపోవడంతో మరోసారి వాయిదా వేసి రాష్ట్రస్థాయి ఎన్నికల కమిషన్ అధికారులు జిల్లా కలెక్టర్ల సంయుక్త ప్రకటన అనంతరం తేదీ గడువు నిర్వహిస్తామని అప్పటి ఎన్నికల అధికారి మండల ప్రత్యేక అధికారి జీవరత్నం తెలిపారు అప్పటినుండి ఇప్పటివరకు సుమారు 45 రోజుల పాటు ఎన్నిక పెండింగ్ లోనే ఉంది ఇటీవల ఇతర జిల్లాలోని క్యాతన్ పల్లి, ఇబ్రహీంపట్నం లతోపాటు ఖానాపూర్ మున్సిపాలిటీ కూడా నాలుగున ఎన్నికల నిర్వహిస్తున్నట్లు హైకోర్టు ఆదేశాల మేరకు ఎన్నికల రాష్ట్ర అధికారులు ప్రకటించారు ఈ నాలుగున జరిగే సమావేశానికి తప్పనిసరి బిజెపి టీఆర్ఎస్ కౌన్సిలర్లు హాజరు కావాల్సి ఉంటుందని రెండుసార్ల గడువులో ప్రమాణ స్వీకారం చేయనందున ఈసారి రానట్లయితే సభ్యత్వం రద్దు అవుతుందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు మరి ఈసారైనా ఎన్నిక జరిగేనా బిజెపి బి ఆర్ ఎస్ సభ్యులు హాజరు కానున్నారా వేచి చూడాల్సిందే

## క్యాన్సర్ రహిత సమాజమే లక్ష్యం

**పి హెచ్ సి లో టీకా పంపని**



**నేరడిగొండ, మార్చి 31 (ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం గర్భాశయ క్యాన్సర్ నివారణకు ఇచ్చే హెచ్.పి.వి వ్యాక్సినేషన్ ప్రక్రియ ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సద్దాం పర్యవేక్షించారు.మొదటి రోజు ఇద్దరు లబ్ధిదారులకు ఈ టీకాను వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సద్దాం మాట్లాడుతూ.. బాలికల్లో గర్భాశయ క్యాన్సర్ నివారణకు ఈ వ్యాక్సిన్ ఎంతో దోహదపడుతుందని, అర్హులైన వారందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ( హెచ్ ఈ ఓ) పవార్ రవీందర్, హెల్త్ సూపర్వైజర్ సంతోష్, ఏ.ఎన్.ఎం అమ్మిబాయి, మరియు ఆరోగ్య సహాయకులు అందరూ పాల్గొన్నారు.

## కుమారిలో ఘనంగా పౌర హక్కుల దినోత్సవం

**పాల్గొన్న ఎమ్మార్వో సలీం**




**నేరడిగొండ, మార్చి 31 (ప్రజాజ్యోతి):** మండలంలోని కుమారి గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం పౌర హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లస్మన్న అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ సలీం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మార్వో సలీం మాట్లాడుతూ.. సమాజంలో ప్రతి ఒక్కరూ తమకు రాజ్యాంగం కల్పించిన పౌర హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అంటరానితనం, వివక్ష వంటి సామాజిక రుగ్మతలను రూపుమాపి, అందరూ సమానత్వంతో మెలిగినప్పుడే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. చట్టాల పట్ల అవగాహన పెంచుకోవాలని, హక్కులతో పాటు బాధ్యతలను కూడా విస్మరించకూడదని ఆయన పేర్కొన్నారు.అనంతరం సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లస్మన్న మాట్లాడుతూ గ్రామ స్థాయిలో పౌర హక్కుల పరిరక్షణకు తమ పంచాయతీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ (ఆర్.ఐ) నాగోరావు, జీపీఓ,పెద్దుల్,ఉప సర్పంచ్ ఆడేపు రవి, బాల వికాస వాటర్ ప్లాంట్ చైర్మన్ చంద్ర సోమ్ రావు, మాజీ జెడ్పిటిసి గడ్డం భీమ్ రెడ్డి, నాయకులు కమలాకర్ రెడ్డి, పి. శ్రీనివాస్, వి. వివేక్, ఎం. ప్రవీణ్ పాల్గొన్నారు. అలాగే వార్డు సభ్యులు టి. బ్రహ్మయ్య, జి. సంతోష్, వి. సాయికిరణ్, ఏ. రమణయ్య, సంబు, కారోబార్ రాజు, చిలకయ్య, మల్టీ వర్కర్లు గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జాతీయస్థాయిలో స్కోచ్ అవార్డు రావడం పట్ల పోలీస్ అక్క(నారిశక్తి) లతో ఎస్పీ సంబరాలు









ఘనంగా సత్కరించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల,

**ఖానాపూర్ మార్చి 31 (ప్రజా జ్యోతి )**నిర్మల్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విజయవంతంగా కొనసాగుతున్న పోలీస్ అక్క" (నారిశక్తి) కార్యక్రమానికి జాతీయ స్థాయిలో ప్రతిష్ఠాత్మకమైన స్కోచ్ అవార్డు లభించిన సందర్భంగా ఈ రోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీసు అక్క సంబరాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, హాజరై, పోలీస్ అక్క(నారి శక్తులతో ) కలిసి సంబరాల్లో పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా ఎస్పీ అందరు పోలీసు అక్క(నారిశక్తి)లకి శాలువాలతో ఘనంగా సత్కరించారు. పోలీస్ అక్కలు తమ అనుభవాలతో పాటు సంతోషంవ్యక్త పరుచుకున్నారు. కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు.పోలీస్ అక్క(నారిశక్తి) కార్యక్రమం మహిళా పోలీస్ అధికారుల ఆధ్వర్యంలో నడిచే కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమం. ఇందులో భాగంగా బాలికలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్, మహిళల భద్రత, సైబర్ సెక్యూరిటీ, ప్యాక్సో చట్టం అంశాలపై అవగాహన గ్రామాల్లో పెట్రోలింగ్, డయల్-100 ద్వారా అత్యవసర సేవలు అందిస్తూ మహిళలకు తక్షణ సహాయం పోలీస్ అక్కలు కేజీబీవీ పాఠశాలల్లో నెలకు ఒకసారి రాత్రి బస చేసి విద్యార్థినుల సమస్యలు విని, కౌన్సిలింగ్ అందిస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా సుమారు 7,000 మంది విద్యార్థినులు, మహిళలు నేరుగా లాభపడి, తమ సమస్యలను భయపడకుండా చెప్పుకునే నమ్మకం పెరిగిందని ఈ సందర్భంగా నారిశక్తి పోలీసులు తెలిపారు .మహిళల భద్రత, అవగాహన, సాధికారత కోసం ఈ కార్యక్రమం సమర్థవంతంగా పనిచేస్తూ సమాజంలో సానుకూల మార్పుకు దోహదపడుతోందని అన్నారు జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల మాట్లాడుతూ నిర్మల్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న పోలీస్ అక్క"(నారి శక్తి) కార్యక్రమంలో భాగస్వాములైన మహిళా పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల అభినందించారు. మీ కృషి, నిబద్ధత వల్లే ఈరోజు ఈ కార్యక్రమం జాతీయ స్థాయిలో గుర్తింపు పొంది స్కోచ్ అవార్డు అందుకున్నామని తెలిపారు. విద్యార్థినులు భయపడకుండా తమ సమస్యలను పంచుకునే వాతావరణం ఏర్పడడం ఈ కార్యక్రమ విజయంగా పేర్కొన్నారు. ఈ అవార్డు గౌరవంతో పాటు మరింతగా బాధ్యతను పెంచిందని, ఇకపై మెరుగైన సేవలు అందిస్తూ ప్రతి బాలికకు భద్రత, నమ్మకం కల్పించడమే నిర్మల్ జిల్లా ప్రతి పోలీస్ అక్క(నారిశక్తి)ల లక్ష్యమని ఎస్పీ డా.జి.జానకి షర్మిల జరిగిన సంబరాల్లో ప్రస్తావించారు

# అకాల వర్షం తో అపార నష్టం

**నిర్మల్ జిల్లాలో2వేలకు పైగా ఎకరాల్లో పంటల నష్టం**

**దిక్కుతోచని రైతాంగం**



**ఖానాపూర్ మార్చు 31 (ప్రజా జ్యోతి )** నిర్మల్ జిల్లాలో సోమవారం రాత్రి అకాల వర్షం కురిసింది బలమైన ఈదురు గాలులతో ఉరుములు మెరుపులతో కూడిన వర్షం పడటంతో రైతులకు తీవ్ర నష్టం జరిగి కంటనీరును మిగిల్చింది జిల్లాలోని పలు మండలాలలో విద్యుత్ స్తంభాలు దెబ్బతిని జంపర్లు వైర్లు కట్ అయ్యి విద్యుత్ వైర్లపై చెట్లు పడడంతో విద్యుత్ సరాపాలో అంతరాయం కలిగి మంగళవారం ఉదయం వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది రైతులు వేసుకున్న మొక్కజొన్న, జొన్న నువ్వు, మామిడి ఆరబోసిన పసుపు పంటలతోపాటు ఇతరత్రా కూరగాయల పంటలు కూడా దెబ్బతిన్నాయి దీంతో రైతుల పరిస్థితి అగమ్య గోచారంగా మారింది నిర్మల్ జిల్లాలో 1600కు పైగా ఎకరాల్లో మొక్కజొన్న, జొన్న పంటలు దెబ్బతినగా 400 ఎకరాలకు పైగా మామిడి పంటలు దెబ్బతిన్నట్లు జిల్లా అధికారుల ద్వారా తెలిసింది పంటల నష్టం మరింత పెరగెల ఉందని 2వెల 500నుండి 3వెల ఎకరాల వరకు పంట నష్టం జరి గినట్లు నిర్మల్ జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్ తెలిపారు వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి ఎంతో కష్టపడి పండించిన పంటలు చేతి కి వచ్చే ముందు అకాల వర్షంతో నేలకొరడంతో రైతుల పరిస్థితి అగమ్య గోచారంగా మారింది వేసిన పంటలు చేతికందక కళ్ళ ముందే నేల వాళ్ళడంతో జిల్లా రైతులు లబో దిబో మంటున్నారు అప్పులు చేసి లక్షల రూపాయల పెట్టుబడి పెట్టి పంటలు వేస్తే ప్రకృతి వైపరీత్యాల వర్షంతో పంటలు దెబ్బతిని తమకు తీవ్ర నష్టం జరిగిందని ప్రభుత్వం ఆదుకోవాలని జిల్లా రైతాంగం ప్రభుత్వాన్ని కోరుతోంది సంబంధిత శాఖల అధికారులు సోమవారం రాత్రి కురిసిన అకాల వర్షం వల్ల దెబ్బతిన్న పంటల వివరాలను మండల వారీగాసర్వేలు జరిపి సేకరిస్తున్నారు

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేయండి

**హెచ్ ఈ ఓ పవర్ రవీందర్**



**నేరడిగొండ మార్చి 31 (ప్రజాజ్యోతి )** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో మంగళవారం నెలవారీ సెక్టార్ స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ( హెచ్ ఈ ఓ ) పవార్ రవీందర్, హెల్త్ సూపర్వైజర్ సంతోష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాల్లో ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ముఖ్యంగా గర్భిణీల నమోదు, చిన్నపిల్లలకు టీకాలు, మరియు సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని ఏఎన్ఎం లకు సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలు ప్రతి పేదవాడికి అందేలా చూడాలని వారు పేర్కొన్నారు.ఈ సమావేశంలో మండలంలోని ఏఎన్ఎంలు మరియు ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## పవర్ ప్లాంట్ పక్కనే పాఠశాల లేక విద్యా కష్టాలు

**విద్యుత్ ఉత్పత్తి పెద్దది విద్య మాత్రం శూన్యం**



**జైపూర్ మార్చి 31 ప్రజా జ్యోతి** జైపూర్ మండలంలో విద్యుత్ థర్మల్ పవర్ ప్లాంట్ ఉన్నప్పటికీ, గ్రామాలు ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదని గ్రామస్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.విద్యా రంగంలో కనీస సదుపాయాలు కూడా కల్పించలేకపోవడం పట్ల వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి సమీపంలోనే విద్యుత్ థర్మల్ పవర్ ప్లాంట్ పనిచేస్తున్నప్పటికీ, ప్లాంట్ ఆధ్వర్యంలో ఒక పాఠశాల కూడా నిర్మించలేకపోయారని గ్రామ పెద్దలు ఆరోపిస్తున్నారు. ఇతర ప్రాంతాల్లో కార్పొరేట్ సామాజిక బాధ్యత (సి ఎస్ ఆర్) కింద పాఠశాలలు, ఆసుపత్రులు, రహదారులు నిర్మిస్తున్నారు.ఇక్కడ మాత్రం అలాంటి కార్యక్రమాలు చేపట్టకపోవడం విచారకరమని అంటున్నారు.పెగడపల్లి గంగిపల్లి ఎల్కంటి తో పాటు ఇతర పరిసర గ్రామాల పిల్లలు చదువు కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. చిన్న పిల్లలు ప్రతిరోజూ కిలోమీటర్ల దూరం ప్రయాణించడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొంతమంది తల్లిదండ్రులు తమ పిల్లలను చదువు మానిపించాల్సిన పరిస్థితి కూడా ఏర్పడుతోందని గ్రామస్తులు చెబుతున్నారు.గ్రామానికి ఇంత పెద్ద పరిశ్రమ ఉన్నా, మాకు ఉపయోగం ఏమీ లేదు. కనీసం పిల్లల భవిష్యత్తు కోసం ఒక పాఠశాలైనా ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.ప్లాంట్ వల్ల కలిగే కాలుష్యం, పర్యావరణ ప్రభావాలు భరిస్తున్న స్థానికులకు, ప్రతిఫలంగా అభివృద్ధి కార్యక్రమాలు అందించాల్సిన బాధ్యత సంస్థపై ఉందని వారు సూచిస్తున్నారు. విద్య, వైద్యం, తాగునీరు వంటి మౌలిక వసతులపై దృష్టి సారించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి,మండలంలో పాఠశాల నిర్మాణం చేపట్టి, స్థానిక పిల్లలకు మెరుగైన విద్యా సదుపాయాలు కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ప్రతిపక్ష పార్టీల ఆరోపణలు అవాస్తవం

**మంచిర్యాలరూరల్ మార్చి31(ప్రజాజ్యోతి)** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ బడ్జెట్ సమావేశం జరిగిన సందర్భంలో ప్రతిపక్ష పార్టీల నాయకులు అవాస్థాలు మాట్లాడి ప్రజలను పక్కదారి పట్టించే విధంగా మాటల గారడి చేశారని మేయర్ ధర్ని మధుకర్ అగ్రహించారు. ఇటీవల ప్రవేశపెట్టిన కార్పొరేషన్ బడ్జెట్లో ప్రజా సంక్షేమానికి సంబంధించిన కీలక అంశాలను విస్మరించారని ప్రతిపక్ష నాయకులు ఆరోపించడం బాధాకరం. ఈ ఆరోపణలకు మేయర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎప్పుడూ ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు తీసుకుం టుందని స్పష్టం చేశారు. తైబజార్ అంశాన్ని బడ్జెట్లో పొందుపరచకపోవడానికి కారణం అక్కడ వ్యాపారం చేసే బీద ప్రజలపై ఆర్థిక భారం పడకుండా చూడడమేనని తెలిపారు.బడ్జెట్లో చేర్చినట్లయితే మున్సిపల్ కార్పొరేషన్కు కొన్ని రుసుములు విధించాల్సి వచ్చే అవకాశం ఉందని, దీంతో చిన్న వ్యాపారులు ఇబ్బందులు పడే ప్రమాదం ఉందని వివరించారు.అందుకే బజార్ నిర్వహణను బడ్జెట్లో ప్రత్యేకంగా పొందుపరచలేదని చెప్పారు.కార్పొరేషన్ కార్యకలాపాల కోసం అవసరం అయ్యే జిరాక్స్ ల కోసం 12లక్షల50వేలు కేవలం అంచనా బడ్జెట్ మాత్రమేనని తెలిపారు. 2024--25 సంవత్సరానికి సుమారు రూ.2 లక్షల24 వేల వరకు మాత్రమే అవసరమైందని, గత ఏడాది చేసిన ఖర్చుల ఆధారంగా 2025--26 సంవత్సరానికి సుమారు రూ.12 లక్షల 10 వేల మేర ఖర్చు అయిందని.ఎన్నికల సమయంలో అవసరమైన పనులు,, సరఫరా ఏర్పాట్ల కోసం ఈ నిధులు వినియోగించబడినట్లు వివరించారు.



అనవసర ఖర్చులు జరిగాయనే ఆరోపణల్లో వాస్తవం లేదని పేర్కొన్నారు.పట్టణ ప్రణాళిక నిధుల విషయంలో కూడా ప్రతిపక్షం చేస్తున్న వ్యాఖ్యలు అసత్యమని మేయర్ తెలిపారు.గత ప్రభుత్వం విడుదల చేసిన నిధులు ఎంత,వాటిని ఎక్కడ వినియోగించారో ప్రతిపక్ష నాయకులే ప్రజలకు వివరించాలని సవాలు చేశారు.మున్సిపల్ కార్పొరేషన్ పారదర్శకంగా పని చేస్తోందని,ప్రతి రూపాయి ప్రజా ప్రయోజనాలకే వినియోగిస్తామని అన్నారు.అదే సమయంలో పట్టణంలో కుక్కలు,కోతుల బెడద ఉందని ప్రతిపక్షం ఆరోపించింది.ఈసమస్య మంచిర్యాల కార్పొరేషన్కే పరిమితం కాకుండా జిల్లా వ్యాప్తంగా ఉందని పేర్కొన్నారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తున్నామని తెలిపారు. వీధికుక్కల నియంత్రణ కోతుల సమస్య పరిష్కారానికి సంబంధిత శాఖలతో సమన్వయం చేసి చర్యలు తీసుకుంటామని చెప్పారు.త్వరలో ఈసమస్యపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ప్రజలకు ఉపశమనం కల్పిస్తామని హామీ ఇచ్చారు.

# ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనది

## ఎందరో విద్యార్థులను భావితరాలకు సిద్ధం చేస్తుంది

**మంచిర్యాల, 31 మార్చి (ప్రజా జ్యోతి):** పదవి విరమణ ప్రతి ఉద్యోగికి తప్పనిసరి అని, ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనదిగా, నిబద్ధతతో కూడుకున్నదిగా వక్తలు అన్నారు. విద్యార్థులను భావితరాలకు సిద్ధం చేసే బాధ్యత ఉపాధ్యాయులదేనని తెలిపారు. సి.సి.సి లోని సింగరేణి కాలరీస్ ఉన్నత పాఠశాలలో సీనియర్ మ్యాథ్స్ ఉపాధ్యాయుడు ఆర్. రాధాకృష్ణమూర్తి పదవీ విరమణ సందర్భంగా రాధాకృష్ణమూర్తి- శ్రీదేవి దంపతులకు ఘనంగా సన్మాన మహోత్సవం నిర్వహించారు. సింగరేణి ప్రాంతంలోని పలు పాఠశాలలో సేవలందించిన ఆయన దాదాపు 37 సంవత్సరాలపాటు విద్యార్థుల అభ్యున్నతికి విశేష కృషి చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీరాంపూర్ ఏరియా డిప్యూటీ పర్సనల్ మేనేజర్, పాఠశాల కరస్పాండెంట్ ఎం. రాజేష్ మాట్లాడుతూ 37 సంవత్సరాలు మ్యాథ్స్ టీచర్గా సేవలందించి ఎంతో మంది విద్యార్థులను ఉన్నత స్థానాల్లో నిలిపి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దిన ఆయన సేవలు మరువలేనివని కొనియాడారు. మ్యాథ మెటిక్స్తో పాటు ఇతర సబ్జెక్టులను కూడా సులభంగా బోధించే నైపుణ్యం ఆయన సొంతమని తెలిపారు.పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి. శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు ఎం. వెంకటేశ్వర్, మందమర్రి ఎస్సీహెచ్ఎస్ హెడ్మాస్టర్ జె. పురుషోత్తం, రిటైర్డ్ ఉపాధ్యాయులు జనార్దన్ రావు, వేణుగోపాల్ రెడ్డి, బి. సత్యనారాయణ, అజీమొద్దీన్, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా రాధాకృష్ణమూర్తి ఆత్మీయ మిత్రులు సింగతి మురళి (ఆత్మ చైర్మన్), సిరిపురం రాజేష్ (అడ్వకేట్), కె. మురళీధర్ రావు, బి. శంకర్ (రిటైర్డ్ గెజిటెడ్



హెచ్ఎంలు), సీనియర్ ఉపాధ్యాయులు ఎస్. లక్ష్మయ్య, రంగా వెంకటేష్, వై. సుధాకర్, ఇందిరా మేడం రాళ్ల బండి రాజన్న-దేవిక దంపతులు తదితరులు హాజరయ్యారు.సి.సి.సి సింగరేణి కాలరీస్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని రాధాకృష్ణమూర్తి--శ్రీదేవి దంపతులను బొకేలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు స్కౌట్ విద్యార్థులు గౌరవ వందనం సమర్పించి సభా వేదికకు తీసుకువచ్చారు.దాదాపు 37 సంవత్సరాలపాటు నిరాడంబరంగా, నిబద్ధతతో సేవలందించిన రాధాకృష్ణమూర్తి సేవలు మహోన్నతమైనవని వక్తలు కొనియాడారు. అనంతరం రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ తన సేవాకాలంలో సహకరించిన సింగరేణి యాజమాన్యం, ప్రధానోపాధ్యాయులు, సహచర ఉపాధ్యాయులు, విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు.వివిధ ప్రాంతాల నుండి వచ్చిన శ్రేయోభిలాషులు, మిత్రులు రాధాకృష్ణమూర్తి దంపతులను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.

## మండల సమస్యలపై మంత్రిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

**జైపూర్ అభివృద్ధిపై వినతి సానుకూలంగా స్పందించిన మంత్రి వెంకటస్వామి**



**జైపూర్ మార్చి 31 ప్రజా జ్యోతి** జైపూర్ మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం రాష్ట్ర మంత్రి వెంకటస్వామిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కూన భాస్కర్, ఉప సర్పంచ్ శ్రావణ్తో పాటు సీనియర్ కాంగ్రెస్ నాయకులు కలిసి హైదరాబాదులోని మంత్రి నివాసానికి వెళ్లి మండలంలో ఉన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.ప్రధానంగా గ్రామాల్లో మౌలిక వసతుల లోపం, రహదారుల దుస్థితి, తాగునీటి సమస్యలు,విద్యా సదుపాయాల కొరత వంటి అంశాలను వివరించారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు.వివరాలను శ్రద్ధగా విన్న మంత్రి వెంకటస్వామి సానుకూలంగా స్పందించారు.సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పథకాలు గ్రామానికి చేరేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు అంబల్ల రవి రెడ్డి, మంతెన లక్ష్మణ్,అంబల్ల సంపత్ రెడ్డి,అరిగెల శ్రీనివాస్ గౌడ్, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కంప్యూటర్ శిక్షణతో మహిళలకు కొత్త దారులు

**సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో సర్టిఫికెట్ల ప్రదానం**



**జైపూర్, మార్చి 31:** ప్రజా జ్యోతి స్వయం ఉపాధి అవకాశాల దిశగా మహిళలను ప్రోత్సహిస్తూ సింగరేణి సేవా సమితి,జైపూర్ ఎస్టిపిపి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంప్యూటర్ డీటీపీ శిక్షణ పూర్తిచేసుకున్న వారికి మంగళవారం సర్టిఫికెట్లు అందజేశారు.పరిసర ప్రభావిత గ్రామాల మహిళలు ఉద్యోగుల సతీమణులను లక్ష్యంగా చేసుకుని నిర్వహించిన ఈ శిక్షణకు విశేష స్పందన లభించింది.దాదాపు 40 మంది మహిళలు ఈ కోర్సులో పాల్గొని విజయవంతంగా పూర్తి చేశారు. ముఖ్య అతిథులుగా హాజరైన సిహెచ్. శివకుమారి చిరంజీవి, సేవా అధ్యక్షురాలు ఆశా కిరణ్ నరసింహారావు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా శివకుమారి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు సింగరేణి సంస్థ పలు వృత్తి శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని తెలిపారు.ఇప్పటికే టైలరింగ్ బ్యూటీషియన్ ఫ్యాషన్ డిజైనింగ్ మగ్గం వర్క్ వంటి కోర్సులు నిర్వహించామని మహిళల అభిరుచిని దృష్టిలో పెట్టుకుని తొలిసారిగా కంప్యూటర్ డీటీపీ శిక్షణ అందించామని చెప్పారు.ఈ శిక్షణతో మహిళలకు కొత్త ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. శిక్షణ పొందిన మహిళలు మాట్లాడుతూ తెలుగు టైపింగ్ ఫోటో షాప్ వంటి నైపుణ్యాలు అభ్యసించామని సర్టిఫికెట్ తమకు ఉపాధి సాధనలో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.ఉచితంగా శిక్షణ కల్పించిన సింగరేణి సేవా సమితికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్టిపిపి ఈడి సిహెచ్. చిరంజీవి, ఏఐటీయూసీ పిట్ సెక్రటరీ సత్యనారాయణ,డీజీఎం (పర్సనల్) కిరణ్ బాబు,డాక్టర్ బి. జానకి,సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఠాకూర్ మోహన్ సింగ్,ఇతర అధికారులు,సిబ్బంది,మహిళలు పాల్గొన్నారు.

# కదం తొక్కిన సింగరేణి విశ్రాంత ఉద్యోగులు









**పెన్షన్ పెంపు కోసం దేశవ్యాప్తంగా ఆందోళనలు**

**మంచిర్యాల, 31,మార్చి (ప్రజా జ్యోతి):** సింగరేణి చరిత్రలోనే కాకుండా భారత బొగ్గు గనుల రంగ చరిత్రలో అరుదైన ఘటనగా వేలాది మంది విశ్రాంత బొగ్గు కార్మికులు తమ హక్కుల కోసం వీధులెక్కారు. సింగరేణి వ్యాప్తంగా శ్రీరాంపూర్ మంచిర్యాల మందమర్రి రామకృష్ణపూర్, బెల్లంపల్లి గోలేటి, వరంగల్ భూపాలపల్లి తదితర అన్ని ప్రాంతాల్లో నిరసనలతో హోరెత్తించారు. తాము పొందుతున్న తక్కువ పెన్షన్‌తో జీవన భారం మోయలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తూ దేశ రాజధాని న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద భారీ ధర్నా నిర్వహించారు. ఇదే సమయంలో తెలంగాణతో పాటు దేశంలోని పలు బొగ్గు ప్రాంతాల్లోనూ నిరసనల జ్వాలలు చెలరేగాయి.ప్లకార్డులు, ఫ్లెక్సీలతో తమ డిమాండ్లను ప్రజలకు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియజేస్తూ వయస్సు మీద పడినా వెనుకడుగు వేయకుండా విశ్రాంత కార్మికులు కదం తొక్కడం విశేషం. ఈ నిరసనలు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి. మీడియా ద్వారా మరియు వినతిపత్రాల రూపంలో ఈ సమస్యలు ప్రధానమంత్రి దృష్టికి వెళ్లినట్లు సమాచారం. కేంద్ర బొగ్గు శాఖ మంత్రి కిషన్ రెడ్డి సహా సంబంధిత రాష్ట్రాల మంత్రులకు కూడా ఈ ఆందోళనల వివరాలు చేరాయి.

**పాత పింఛన్ పథకం -- ప్రస్తుత కష్టాలు....**

1998లో అమల్లోకి వచ్చిన బొగ్గు గనుల పెన్షన్ పథకం ప్రకారం, పదవీ విరమణ సమయంలో ఉద్యోగి పొందిన చివరి పది నెలల సగటు ప్రాథమిక వేతనం మరియు కరువు భత్యంలో 25 శాతం మొత్తాన్ని పింఛనుగా నిర్ణయించారు. అయితే ఈ పెన్షన్ స్థిరంగా ఉండటంతో సంవత్సరాల తరబడి పెరుగుదల లేకుండా అదే మొత్తంలో చెల్లిస్తున్నారు. 1998లో పదవీ విరమణ చేసిన కార్మికులకు కేవలం వెయ్యి రూపాయల పింఛన్ మాత్రమే లభిస్తుండగా, నేటి ధరల ప్రకారం అది పూర్తిగా తగినది కాదని బాధితులు అంటున్నారు. ప్రస్తుతం పదవీ విరమణ పొందుతున్న వారికి మాత్రం 15 వేల నుంచి 20 వేల రూపాయల వరకు పింఛన్ లభిస్తోంది. దీంతో పాత, కొత్త పింఛనుదారుల మధ్య తీవ్రమైన అసమానత నెలకొంది.

**లక్షలాది కుటుంబాలపై ప్రభావం.......**

సింగరేణిలో సుమారు 84 వేల మంది, కోల్ ఇండియాలో సుమారు నాలుగున్నర లక్షల మంది బొగ్గు పింఛనుదారులు ఉన్నారు. వీరిపై ఆధారపడిన కుటుంబ సభ్యులను కలిపితే దాదాపు కోటిన్నర మంది ప్రజల జీవనాధారం ఈ పింఛన్‌పైనే ఆధారపడి ఉంది.

**అమలు కాని సమీక్ష నిబంధనలు.....**

పింఛన్ పథకంలో ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి సమీక్ష చేసి సవరణలు చేయాలనే నిబంధన ఉన్నప్పటికీ, అది ఇప్పటివరకు అమలు కాలేదని విశ్రాంత ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. అదనంగా, వీరికి రాష్ట్ర ప్రభుత్వాల వృద్ధాప్య పింఛన్ కూడా అందడం లేదు.

**పది వేల కనీస పింఛన్ డిమాండ్....**

కనీసం నెలకు పది వేల రూపాయల పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఇప్పటివరకు వందకు పైగా పార్లమెంట్ సభ్యులకు, కేంద్ర మంత్రులకు వినతిపత్రాలు అందజేశారు. ప్రధానమంత్రికి కూడా పలుమార్లు లేఖలు రాసినా స్పందన లేకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**ఐదేళ్లుగా కొనసాగుతున్న పోరాటం....**

గత ఐదేళ్లుగా కోల్‌కత్తా, వారణాసి, నాగ్‌పూర్, కొత్తగూడెం, గోదావరిఖని వంటి బొగ్గు ప్రాంతాల నుంచి వచ్చిన పింఛనుదారులు న్యూఢిల్లీలో నిరంతరంగా ధర్నాలు నిర్వహిస్తున్నారు. ప్రతి ఐదేళ్లకు జరిగే వేతన ఒప్పంద చర్చల్లో తమ సమస్యలను పట్టించుకోకపోవడం బాధాకరమని వారు పేర్కొన్నారు.

**పెన్షన్ ఫండ్‌లో లోటు -- తాత్కాలిక ఊరట**

విశ్రాంత ఉద్యోగుల ఆందోళనల ఫలితంగా 2017లో ప్రతి టన్ను బొగ్గు అమ్మకాలపై 10 చెల్లింపును పెన్షన్ ఫండ్‌కు జమ చేయడం ప్రారంభించారు. తాజాగా 2025 ఏప్రిల్ నుంచి దీనిని రూ.20కు పెంచడంతో కొంత ఊరట లభించింది. సింగరేణి సంస్థలోనే నెలకు అధికారులు .27.59 కోట్లు, ఉద్యోగులు .213.45 కోట్లు తమ వేతనాల నుంచి పెన్షన్ ఫండ్‌కు జమ చేస్తుండగా, యాజమాన్యం కూడా సమానంగా వాటా చెల్లిస్తోంది. మొత్తం నెలకు సుమారు రూ.482.08 కోట్లు ఫండ్‌లో చేరుతున్నాయి.

**ద్రవ్యోల్బణం పెరుగుదల -- పింఛన్ తగ్గుదల.....**

ఒకవైపు ద్రవ్యోల్బణం ఆకాశాన్నంటుతుండగా, మరోవైపు పింఛన్ మాత్రం స్థిరంగా ఉండటం వల్ల విశ్రాంత కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భూగర్భ గనుల్లో ప్రాణాలకు తెగించి పనిచేసి దేశానికి వెలుగు నిచ్చిన తాము వృద్ధాప్యంలో నిర్లక్ష్యానికి గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రత్యేక ఫండ్, చట్టసవరణలపై డిమాండ్

కోల్ మైన్స్ పెన్షన్ కోసం ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయాలని, కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్‌కు సంబంధించిన 2025 ముసాయిదా బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి సమగ్ర చర్చ జరపాలని డిమాండ్ చేస్తున్నారు. కేవలం ఉద్యోగులు, యాజమాన్యాల వాటాలపై ఆధారపడే విధానం దీర్ఘకాలంలో నిలవదని నిపుణులు కూడా అభిప్రాయపడుతున్నారు. ముగింపు జీవితాంతం కష్టపడి పనిచేసిన బొగ్గు కార్మికులు ఇప్పుడు గౌరవప్రదమైన జీవితం కోసం పోరాడుతున్నారు. వారి న్యాయమైన డిమాండ్లపై కేంద్ర ప్రభుత్వం తక్షణం స్పందించి స్పష్టమైన నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్ని వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

## ప్రజాపాలన ప్రగతి 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఆరోగ్య సేవలకు ప్రాధాన్యం

**మంచిర్యాలలో హెచ్‌పీవీ టీకా ప్రారంభం**

**హజ్ యాత్రికులకు టీకాలు**



**మంచిర్యాల, 31,మార్చి** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా మంచిర్యాల నియోజకవర్గంలో పలు ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహించారు.మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 14వ డివిజన్ బస్తీ దవాఖానలో గర్భాశయ కేన్సర్ నివారణ కోసం ఉపయోగించే హెచ్‌పీవీ టీకా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఎమ్మెల్యే సతీమణి, జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో హెచ్‌పీవీ టీకా కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. 14 నుండి 15 సంవత్సరాల మధ్య వయస్సు గల ఆడపిల్లలందరికీ ఈ టీకా వేయించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైద్య శాఖ అధికారులు, మున్సిపల్ కార్పొరేషన్ ఉప మేయర్ సల్ల రమ్య-మహేష్, స్థానిక కార్పొరేటర్ తూముల నరేష్, వైద్యులు, మాజీ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా, అదే కార్యక్రమం భాగంగా మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మైనారిటీ ఫంక్షన్ హాల్‌లో హజ్ యాత్రకు వెళ్లే ముస్లిం సోదరులకు టీకా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీమతి కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా హజ్ యాత్రికులకు అవసరమైన టీకాలను ప్రభుత్వం తరపున అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ ధర్ని మధుకర్, ఉప మేయర్ సల్ల రమ్య-మహేష్, కార్పొరేటర్లు, వైద్య శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాలకు బెంచీలు అందజేత.



**జన్నారం,మార్చ్31** **(ప్రజాజ్యోతి)**వాల విజయ జగన్నాథరావు ల జ్ఞాపకార్థం ప్రతిమ ఫౌండేషన్ కరీంనగర్ వారి సౌజన్యంతో బోయినపల్లి ఉషారాణి, బోయినపల్లి హరిణి, వాల అశోక్ రావు లు మండలంలోని బాదంపెల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అభివృద్ధి పనులు చేయడానికి పూనుకున్నారు.అందులో భాగంగా మంగళవారం రోజున పాఠశాలకు 60 డ్యూయల్ డెస్క్ బెంచీలను అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాలా విజయ జగన్నాధ రావు జ్ఞాపకార్థం పాఠశాలలో మున్ముందు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సామల్ల విజయ లక్ష్మీరాజం,విడిసి చైర్మన్ కాసెట్టి లక్ష్మణ్,వైస్ చైర్మన్ బెడద సత్తయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాడి ప్రభాకర్ ,రాజేశ్వరి,ఉప సర్పంచ్ లక్ష్మీ నారాయణ,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఎవరు ఏప్రిల్ ఫూల్?

మంచిర్యాల, 31, మార్చి ( ప్రజా జ్యోతి) కుల,మత,జాతి బేధాలు లేకుండా దేశ విదేశాల్లో యువతి, యువకులు ఎదుటి వ్యక్తిని ఆట పట్టించడం ఏప్రిల్ మొదటి తేదీన 'ఏప్రిల్ ఫూల్ డే'గా జరుపుకుంటున్నారు. ఇది ఒక పండుగ కాదు, కేవలం వినోద కాలక్షేపం కొరకు మాత్రమే జరిపే సంబరం. బంధు, మిత్రులను గేలి చేయడం, ఒకరినొకరు ఎగతాళి చేయడం ఆనంద కరమైన విషయం. ఈ సంబరం వెనుక ఒక కథ దాగి ఉంది. బ్రిటిష్ రాజు రిచర్డ్ బోహిమియా రాణి1381 మార్చి 32వ తేదీ నాడు వివాహ నిశ్చితార్థం అని ప్రకటించడం జరిగింది. ఈ విషయం తెలుసుకుని ప్రజలు వేడుకలు ప్రారంభించారు.కానీ క్యాలండర్లో మార్చి 32 వ తేదీ ఉండదని తెలుసుకోలేక ప్రజల దృష్టిలో బ్రిటిష్ రాజు ఫూల్ కావడం జరిగింది. ఈ ఏప్రిల్ ఫూల్ పేరుతో ప్రముఖ హిందీ నటుడు షమ్మీ కపూర్ కథానాయకుడిగా ఒక చిత్రం కూడ1964లో విడుదల కాబడింది. తెలుగులో ప్రముఖ హాస్య నటుడు రాజేంద్ర ప్రసాద్ నటించిన ఏప్రిల్ 1 విడుదల అనే సినిమా వచ్చింది. ఈ ఏప్రిల్ ఫూల్ డే ప్రాక్టికల్ జోకుల కొరకు ప్రముఖ అమెరికన్ హాస్య రచయిత అలెన్ స్మిత్ 1953 కంప్లీట్ ప్రాక్టికల్ జోకర్ అనే పుస్తకం రచించాడు. ఏప్రిల్ ఫూల్ డే ప్రాక్టికల్ గా లేనిది,ఉన్నది లేనట్లుగా భ్రమలకు గురి చేయడం,ఎదుటి వ్యక్తిని తికమక పెట్టడం, భయపెట్టడం, చిలిపి చేష్టలు చేయడం చేస్తుంటారు. ఈ రోజు బంధు మిత్రులకు సెల్లో గొంతు బాష మార్చి మాట్లాడంతో ఎదుటి వ్యక్తి కంగారుగా గుర్తు పట్టక పోవడం నీవు ఏప్రిల్ ఫూల్ అని సంభోదిస్తూ సంతోషం వ్యక్తపరచుకోవడం జరుగుతుంది. కానీ ఈ ఆట పట్టించడం ఎదుటి వ్యక్తి ఇష్టపూర్వకంగా జరగాలి, అంతేకాని కొంత మంది సున్నిత మనసు ఉన్న వారితో ఈలాంటి ఫూల్ డే తో ఆట పట్టించే పనులు చేయరాదు.ఈ మధ్యన కాలేజీలలో ర్యాంగింగ్ వలన కొంతమంది విద్యార్థులు ఆత్మ హత్యలు చేసుకోవడం బాధాకరం.అలాగే హిందు పురాణాల్లో కూడా ఇటు వంటి ఎగతాళి, హేళన చేసిన సంఘటనలు ఉన్నాయి. మహా భారతంలో మయ సభలో దుర్యోధనుడు జారీ పడటం చూసి ద్రౌపది నవ్వడం ఆ అవమానం భరించలేక దుర్యోధనుడు నిండు సభలో ద్రౌపదిని వివస్త్రగా చేసే చర్య వలన కురుక్షేత్ర యుద్ధానికి నాందిగా మారిందని తెలుసుకోవాలి. శ్రీకృష్ణుడు గోపికల వస్త్రాలు దొంగలించడం కూడ ఒక రకంగా ఫూల్ చేయడమే, మొదటి సంఘటన హాస్యంతో కూడిన చర్య వలన పరాభవం పొందిన దుర్యోధనుడు యుద్ధానికి కాలు






దువ్వడం, రెండవ ఘటన లో శ్రీకృష్ణుడు వస్త్రాలు దొంగలించడంతో గోపికలు చిలిపిగా భావించడంలో ఒక ఘటన విషాదంతో,మరి ఒకటి వినోదంతో ముగిసిందని భావించాలి. రామాయణంలో మారీచుడు బంగారు జింకగా మారడం సీత ఆ బంగారు జింక కావాలని అడిగిన వెంటనే లక్ష్మణుడు దాని వెంట పరుగెత్తడం కూడ ఏప్రిల్ ఫూల్ లాంటిదే, దీని వలన రామ,రావణ యుద్ధం వలన ఏమి జరిగిందో మనకు తెలుసు.ఈ ఆధునిక కాలంలో ప్రతి రోజు సామాన్య ప్రజలు నీకు లాటరీ వచ్చిందని, విదేశీ పర్యటనలకు మీ మొబైల్ నంబర్ ఎన్నిక కాబడిందని, మొబైల్, బ్యాంక్ ఖాతాలు హ్యాక్ కాబడుతున్నాయి. కాబట్టి డబ్బులు పోగొట్టుకోవడం, మీ పిల్లలకు ఉచిత విద్య అందిస్తామని ప్రతి రోజు మెసేజులు రావడం చూస్తే ప్రజలు కేవలం ఏప్రిల్ ఒకటో తేదీ కాకుండా ప్రతి రోజు ఫూల్ కాబడుతున్నారు. వ్యాపారస్తులు బంపర్ ఆఫర్, డిస్కౌంట్ సేల్స్ ఎమ్మార్పీ ధరల కంటే తక్కువ ఒకటి కొంటె ఒకటి ఉచితం లాంటి ప్రకటనల వెనుక దాగి ఉన్న రహస్యం తెలుసుకోలేక ప్రజలు ప్రతి క్షణం ఫూల్ చేబడుతున్నారు. రాజకీయ నాయకులు ఎన్నికల సమయంలో చేసే వాగ్దానాలు,హామీలు, నిరుద్యోగ భృతి, ఉచిత ఇండ్లు, కోటి ఉద్యోగాల సృష్టి, పింఛన్లు పెంచుతామని, ఉచిత విద్య, ఉచిత వైద్యం అందిస్తామని చేసిన హామీలు నెరవేర్చకపోవడంతో ప్రజల దృష్టిలో నాయకులు,నాయకుల దృష్టిలో ఓటర్లు ఫూల్ గా మిగిలి పోతున్నారని ఆళవందార్ వేణు మాధవ్ వివరించారు.

## సిపిఐ ఆధ్వర్యంలో డి హెచ్ పి ఎస్ 2వ జిల్లా మహాసభను జయప్రదం చేయాలి

ప్రజలకు జిల్లా కార్యదర్శి దేవి పోచన్న పిలుపు



మంచిర్యాల, 31,మార్చి (ప్రజా జ్యోతి): మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న దళిత హక్కుల పోరాట సమితి (డి హెచ్ పి ఎస్) 2వ జిల్లా మహాసభను ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని డి హెచ్ పి ఎస్ జిల్లా కార్యదర్శి దేవి పోచన్న పిలుపు నిచ్చారు. ఈ మహాసభ నేడు (ఏప్రిల్ 1న) సిపిఐ జిల్లా పార్టీ కార్యాలయంలో జరుగు తుందని తెలిపారు.ఈ సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.స్వాతంత్ర్యం వచ్చిన 79 సంవత్సరాలు గడిచినా దళితుల జీవన స్థితిగతుల్లో మార్పులు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సబ్ ప్లాన్ నిధులను సరైన విధంగా విడుదల చేయడం లేదని ఆరోపించారు. తక్షణమే సబ్ ప్లాన్ నిధులను విడుదల చేసి దళితుల అభివృద్ధికి కృషి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దళితులపై దాడులు పెరిగాయని, ముఖ్యంగా బీజేపీ పాలిత రాష్ట్రాల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉందని విమర్శించారు. తెలంగాణలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన "అంబేడ్కర్ అభయ హస్తం" కింద రూ.12 లక్షల ఆర్థిక సహాయాన్ని తక్షణమే అమలు చేయాలని కోరారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను కచ్చితంగా అమలు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలు కార్పొరేట్ సంస్థల చేతుల్లోకి వెళ్తున్న నేపథ్యంలో ప్రైవేట్ రంగంలో కూడా రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టడంతో పాటు బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా డి హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డి హెచ్ పి ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మారపల్లి రవి, జిల్లా నాయకులు గునిగంటి నరసింగరావు, మాసు రజిని, పొనగంటి యోసేపు, భోగే మధు, రామ్ సాగర్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రోటోకాల్ ఉల్లంఘన ఆరోపణలు, సమావేశంలో గందరగోళం

వైస్ చైర్మన్ కుర్చీపై కాంగ్రెస్ కౌన్సిలర్ల ఆగ్రహం

కమిషనర్ వ్యవహారంపై నిరసనతో కౌన్సిలర్ల బహిష్కరణ

జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ సభ్యులు



ఆసిఫాబాద్ మార్చి 31 ప్రజా జ్యోతి ఆసిఫాబాద్లో మంగళవారం నిర్వహించిన మున్సిపాలిటీ తొలి బడ్జెట్ సమావేశం ఉద్రిక్తతకు దారి తీసింది. సమావేశ వేదికపై వైస్ చైర్మన్‌కు ప్రత్యేక కుర్చీ ఏర్పాటు చేయడాన్ని అధికార కాంగ్రెస్ కౌన్సిలర్లు తీవ్రంగా వ్యతిరేకించారు. ప్రోటోకాల్‌కు విరుద్ధంగా వ్యవహరించారని ఆరోపిస్తూ, వైస్ చైర్మన్‌ను ఇతర సభ్యులతో కలిసి కూర్చోబెట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ అంశంపై కొంతసేపు సమావేశంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. తదనంతరం మున్సిపల్ కమిషనర్ వైఖరిని నిరసిస్తూ కాంగ్రెస్ కౌన్సిలర్లు సమావేశాన్ని బహిష్కరించారు. ముందుగానే రాతపూర్వకంగా అభ్యర్థించినప్పటికీ తమ సూచనలను పట్టించుకోకుండా ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నారని మండిపడ్డారు.చైర్మన్ పక్కన వైస్ చైర్మన్‌కు ప్రత్యేక స్థానం కల్పించడం అనుచితమని, ఇది కౌన్సిలర్ల గౌరవాన్ని దెబ్బతీసే చర్య అని విమర్శించారు. ఘటనపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## పైసల మూటలకై పార్టీల మార్పు!సామాజిక మాధ్యమంలో చక్కర్లు,!



మంచిర్యాలరూరల్ మార్చి31(ప్రజాజ్యోతి) మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ 5,6డివిజన్ లలో రాజకీయాల్లో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. బిజెపి పార్టీ తరపున 5, 6వ డివిజన్లో గెలిచిన కార్పొరేటర్లు రాజేశ్వరి,కేత ఇటీవల కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోవడంతో డబ్బులకు అమ్ముడుపోయారంటూ సామాజిక మాధ్యమంలో చెక్కర్లు కొడుతున్నాయి.బీజేపీ పార్టీ టికెట్‌పై గెలిచిన కార్పొరేటర్ తోటపల్లి రాజేశ్వరి,కేత గెలిచిన రెండునెలల వ్యవధిలోనే కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకోవడం స్థానికంగా చర్చనీయాంశమైంది. ఎన్నికల సమయంలో బీజేపీ తరపున ఇచ్చిన హామీలతో ప్రజల మద్దతు పొందిన వారు స్వల్ప కాలంలోనే పార్టీ మారడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.కాంగ్రెస్‌లో చేరడానికి కేవలం 48 గంటల ముందే బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెరబల్లి రఘునాథ్ ఎన్నికల హామీల నేపథ్యంలో బోర్‌వెల్ పనులకు శంకుస్థాపన చేసిన కార్యక్రమంలో ఇరువురు కార్పొరేటర్ పాల్గొన్న విషయం అందరికి తెలిసిందే.ఆకార్యక్రమం జరిగిన కొద్దీ గంటల్లోనే రాజకీయ సమీకరణాలు మారిపోవడం, అనంతరం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడం పలు విమర్శలకు దారి తీసింది.బీజేపీ గుర్తుపై ఓట్లు సాధించి గెలిచిన ప్రజాప్రతినిధులు స్వల్పకాలంలోనే పార్టీ మారడం ప్రజా తీర్పు గౌరవంపై ప్రశ్నలు లేవనెత్తుతోంది.మరోవైపు అభివృద్ధి దృష్ట్యా ఈనిర్ణయం తీసుకున్నారని కొందరు అభిప్రాయపడుతుండగా,రాజకీయ లాభనష్టాల లెక్కలే కారణమన్న చర్చ కూడా సోషల్ మీడియాలో హల్ చల్ గా మారింది.

# సింగరేణిలో ఎన్నికల సమయంలో ఉద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే పరిష్కరించాలి

**తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మిరియాల రాజిరెడ్డి, కె. సురేందర్ రెడ్డి**



**మంచిర్యాల, 31,మార్చి (ప్రజాజ్యోతి):**సింగరేణిలో గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు ఎన్నికల సమయంలో ఉద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కె. సురేందర్ రెడ్డి లు డిమాండ్ చేశారు. శాసనమండలిలో బీఆర్ఎస్ ఎల్పీ నేత ఎమ్మెల్సీ మధుసూదన్ చారి సింగరేణిలో మెడికల్ బోర్డు నిర్వహణలో లోపాలు, మారుపేర్ల సమస్య, సంస్థకు రావాల్సిన బకాయిల అంశాలను ప్రస్తావించగా, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సమాధానంగా 2014–24 మధ్య కారుణ్య నియామకాల ద్వారా 13 వేల 191 మందికి ఉద్యోగాలు కల్పించామని తెలిపారని, అలాగే మెడికల్ బోర్డుల నిర్వహణలో అవకతవకలు జరిగాయని ఏసీబీ ద్వారా దర్యాప్తు జరుగుతోందని వెల్లడించారని, ఈ వ్యాఖ్యలు కార్మిక వర్గాన్ని తీవ్రంగా నిరాశపరిచాయని సంఘం నాయకులు అన్నారు. ఎన్నికల సమయంలో నెలకు మూడు మెడికల్ బోర్డులు నిర్వహిస్తామని, 100 శాతం మెడికల్ అన్‌ఫిట్ అమలు చేస్తామని ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం మరియు గుర్తింపు సంఘాలు అమలు చేయకపోవడం కార్మికులను మోసం చేసినట్లేనని విమర్శించారు. ఈ నేపథ్యంలో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం దశలవారీ ఆందోళనల్లో భాగంగా సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లకు వినతిపత్రాలు సమర్పించి నట్లు తెలిపారు. గత సంవత్సరం నుంచి మెడికల్ బోర్డు కోసం ఎదురుచూస్తున్న 2000 మందికి పైగా కార్మికులకు న్యాయం చేయాలని, జూలై, నవంబర్ నెలల్లో అర్హత ఉన్నప్పటికీ అన్‌ఫిట్ చేయని కార్మికులకు తిరిగి మెడికల్ బోర్డు నిర్వహించాలని, మెడికల్ ఫిట్ అయిన 300కు పైగా డిపెండెంట్లకు వెంటనే ఉద్యోగాలు కల్పించాలని, విజిలెన్స్ మరియు మారుపేర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అందులో భాగంగా సోమవారం మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్‌కు టీబీజీకేఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. సురేందర్ రెడ్డి తో పాటు బీఆర్ఎస్ యువ నాయకుడు నడిపల్లి విజిత్ రావు, ఏరియా ఉపాధ్యక్షుడు బండి రమేష్, కేంద్ర నాయకులు పారుగంటి సత్తయ్య, పొగాకు రమేష్, అన్వేష్ రెడ్డి, అక్కురి సుబ్బయ్య, గుమ్మడి శ్రీనివాస్, వంగ తిరుపతి, వెంకట్ రెడ్డి, లాల, గొర్ల సంతోష్, బుశ్శ రమేష్, గోవిందుల రమేష్, సురేందర్ రెడ్డి, వినయ్, సముద్రాల అన్వేష్, తిరుపతిరావు, ప్రమోద్, కురుమ వికాస్, దుర్గం రవి, రాజు నాయక్, జైపాల్ రెడ్డి, రాజ్ కుమార్, గద్దం మల్లయ్య, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకే కాదు వారి కుటుంబ సభ్యులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక సంస్థ సంగరేణి

## సింగరేణిలో ఉద్యోగం చేయడం అదృష్టం

## శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్



**మంచిర్యాల, 31,మార్చి (ప్రజా జ్యోతి):** సింగరేణి సంస్థలో సుదీర్ఘకాలం సేవలు అందించిన ఫైనాన్స్ డిపార్ట్మెంట్ కు చెందిన డిప్యూటీ సూపరింటెండెంట్ తౌటం శ్రీనివాస్ – కృష్ణవేణి దంపతులకు శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ మంగళవారం జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ పదవి విరమణ సన్మానం కార్యక్రమంలో ఘనంగా వారికి సన్మానం చేశారు. మంగళవారం ఆయన ఉద్యోగ విరమణ పొందిన సందర్భంగా జీఎం కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో శాలువాతో సత్కరించి సత్కారం చేశారు. ఇదే సందర్భంగా సీపీఆర్ఎంఎస్ కార్డును కూడా అందజేశారు. శ్రీరాంపూర్ ఏరియా జీఎం కార్యాలయంలోని అకౌంట్స్ విభాగంలో విధులు నిర్వహించిన తౌటం శ్రీనివాస్, సింగరేణి సంస్థలో దీర్ఘకాలం సేవలందించారు. సంస్థ అవసరాల మేరకు కొంతకాలం హైదరాబాద్ కార్యాలయంలో కూడా పనిచేసి, అనంతరం జీఎం కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉద్యోగులకే కాకుండా వారి కుటుంబ సభ్యులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక సంస్థ సింగరేణి అని, ఇందులో ఉద్యోగం చేయడం నిజంగా అదృష్టమని తౌటం శ్రీనివాస్ అన్నారు. సింగరేణి తల్లి ఋణం తీర్చలేనిదని, ప్రతి ఉద్యోగి ఏ పని అప్పగించినా కాదనకుండా నేర్చుకుని చేయాలని సూచించారు. అదేవిధంగా, తౌటం శ్రీనివాస్ వంటి ఉద్యోగులను కొత్త తరం ఆదర్శంగా తీసుకోవాలని జీఎం మునిగంటి శ్రీనివాస్ ఈ సందర్భంగా సూచించారు. ఉద్యోగుల్లో విధుల పట్ల ఆసక్తి తగ్గుతున్న నేపథ్యంలో, ఇష్టంతో పని చేసే అలవాటు పెంపొందించుకోవాలని అన్నారు. ప్రతి ఉద్యోగి తమ విధులను నిబద్ధతతో నిర్వర్తిస్తేనే సింగరేణి సంస్థ మరింత కాలం అభివృద్ధి పథంలో కొనసాగుతుందని తెలిపారు. సంస్థ ప్రభావం కోల్పోకుండా వందల సంవత్సరాలు కొనసాగేందుకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జీఎం ఎన్. సత్యనారాయణ, ఏజీఎం ఫైనాన్స్ సుమలత, ఏఎస్ఓ విజయ్ కుమార్, డీజీఎం (ఐఈడీ) రాజన్న, డీజీఎం (పర్సనల్) అనిల్ కుమార్, ఏఐటీయూసీ ప్రతినిధి బద్రి బుచ్చయ్య, ఎస్టేట్స్ మేనేజర్ వరలక్ష్మి, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ జక్కారెడ్డి, సీనియర్ పీఓ సురేందర్, ఫిట్ కార్యదర్శి సందీప్, జీఎం కార్యాలయ విభాగాధిపతులు, అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఈదురుగాలులతో కూడిన వర్షం... రైతులకు అపార నష్టం..





**జన్నారం,మార్చ్ 31(ప్రజాజ్యోతి)** జన్నారం మండలంలోని వివిధ గ్రామాలల కురిసిన అకాల వర్షాలకు మామిడి,నిమ్మ తోటల రైతులు నష్టపోయారు. సోమవారం అర్ధరాత్రి ఒకటిన్నర గంటలకు ఉరుములు,మెరుపులు భారీ ఈదురుగాలలతో గంటకు పైగా వర్షం నమోదయింది. దీంతో జన్నారం మండలంలోని రోటిగూడ గ్రామానికి చెందిన కౌలు రైతులు ఉప్పు గంగన్న,ఒడ్డేటి నారాయణ, ఒడ్డేటి సురేష్ తాము 30 ఎకరాలలో వేసిన మొక్కజొన్న పంటకు నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే దేవునిగూడెం కామన్ పల్లి,ఇందనపల్లి గ్రామాలలో మామిడి తోటల్లో మామిడికాయలు నేల రాలడంతో భారీ నష్టం వాటిల్లింది. ఇంధనపల్లి గ్రామంలో వంగపల్లి రాజన్న కు చెందిన మామడి తోటలో ఈదురు గాలులకు మామిడికాయలు మొత్తం నెలకొరిగి సుమారు రెండు లక్షలు ఆస్తి నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్నిచోట్ల నిమ్మ చెట్లు పడిపోవడంతో భారీ నష్టం వచ్చిందని పలు గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తమను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని వారు కోరారు.

## కుటుంబం కోసం సమయాన్ని కేటాయించాలి

**రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**ఉద్యోగ విరమణ చేసిన పోలీస్ అధికారులకు ఘన సన్మానం**



**మంచిర్యాల, 31, మార్చి (ప్రజా జ్యోతి):** తమ కుటుంబ క్షేమం కన్నా సమాజం క్షేమం కోసం నిరంతరం విధులు నిర్వహించేది పోలీసులు మాత్రమేనని, ప్రస్తుతం ఉద్యోగ విరమణ చేస్తున్న పోలీస్ అధికారులు తమ కుటుంబ సభ్యుల కోసం ఎక్కువ సమయం కేటాయించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సూచించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో సుదీర్ఘకాలంగా సేవలందించి మంగళవారం ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులను సిపి ఘనంగా సత్కరించారు. కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పదవీ విరమణ పొందిన ఎస్ఐ అంజయ్య, ఏఎస్ఐలు ఎం. వెంకట స్వామి (1987), సయ్యద్ రాయిస్ అహ్మద్ (1985)లను పూలమాలలతో సత్కరించి, జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, సమాజ శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసులు ఎన్నో కష్టనష్టాలు ఎదుర్కొంటారని, కొన్ని సందర్భాల్లో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తారన్నారు. ఇలాంటి సేవలు అందించిన అధికారులు రాబోయే తరాలకు స్ఫూర్తిగా నిలుస్తారని కొనియాడారు. ఉద్యోగ విరమణ అనంతరం అధికారులు తమ ఆరోగ్యంపై దృష్టి సారిస్తూ యోగ, వ్యాయామం అలవాటు చేసుకోవాలని, కుటుంబ సభ్యులతో సమయాన్ని గడిపి సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (అడ్మిన్) కె. శ్రీనివాస్, ఏఓ శ్రీనివాస్, ఆర్ఐలు పెద్దన్న, మల్లేశం, రమేష్, సూపరింటెండెంట్లు ఇంద్రసేనారెడ్డి, సందీప్, సంధ్య, రామగుండం పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు బోర్లకుంట పోచలింగం, పదవీవిరమణ పొందిన పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన డిప్యూటీ సూపరిండెంట్ శ్రీనివాస్ కు సింగరేణి కాలరీస్ క్లరికల్ అసోసియేషన్ పదవీ విరమణ ఘన సన్మానం

**మంచిర్యాల, 31,మార్చి ( ప్రజా జ్యోతి ):** సహా ఉద్యోగులతో కలివిడిగా మెలిగి అందరి మన్ననలు పొందుతూ, సింగరేణి సంస్థ ఉత్పత్తి ఉత్పాదకతల పెంపుకు విశేష కృషి చేసి ప్రమాదరహిత సేవలు అందిస్తూ తోటి వారికి ఆదర్శంగా నిలిచిన డిప్యూటీ సూపరిండెంట్ తవటం శ్రీనివాస్ నేడు పదవీ విరమణ పొందారు. ఈ సంద ర్భంగా సింగరేణి కాలరీస్ క్లరికల్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో ఆయనకు మంగళ వారం ఘనంగా సన్మానం నిర్వహించారు. శ్రీరాంపూర్ ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ విభాగములో పని చేస్తూ పదవి విరమణ చేసిన శ్రీనివాస్ కృష్ణవేణి దంపతులను తోటి ఉద్యోగులు బొకేలు, పూలదండలు, శాలువాలతో ఘనంగా



సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. శ్రీనివాస్ సింగరేణి సంస్థకు అందించిన సేవలను కొనియాడుతూ, పదవీ విరమణ జీవితం ఒక కొత్త అంకమని, అది అనివార్యమని పేర్కొన్నారు. విరమణ అనంతరం కూడా కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షించారు. తోటి ఉద్యోగి గోషిక మల్లేష్ మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమ సమయంలో శ్రీనివాస్ చురుకుగా పాల్గొని తన వంతు కృషి చేశారని తెలిపారు. మాజీ ఉద్యోగి గుండా సుధాకర్ మాట్లాడుతూ, శ్రీరాంపూర్ ఏరియా ప్రారంభ దశలోనే శ్రీనివాస్‌తో కలిసి పనిచేసిన అనుభవం ఉందని, తన పనితనంతో సంస్థకు మేలు చేకూర్చారని అన్నారు. అధికారులు మాట్లాడుతూ, పదవీ విరమణ పొందిన సీనియర్ ఉద్యోగుల సేవలను స్ఫూర్తిగా తీసుకొని సంస్థకు మరింత పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ క్లరికల్ అసోసియేషన్ (సిక్క) ఉపాధ్యక్షుడు కన్నం సాంబయ్య, ఏరియా కార్యదర్శి కే. శ్రీధర్, కోశాధికారి జిల్లాల రవి, జాయింట్ సెక్రటరీ బద్రి బుచ్చయ్య, జి. నవీన్, గొల్లపల్లి రామచందర్, సందీప్, సంతోష్, మహేష్, విజయ్, సాయి రాజేష్, కుమార్, నరేష్, వాసవి, సంధ్య, రమాదేవి, బిక్షపతి, రాజేష్, రాజుకిరణ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శుభ్రత ప్రత్యేక డ్రైవ్

డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి హామీ

ప్రజలతో మమేకమైన కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు

**మంచిర్యాల, 31 మార్చి (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక"లో భాగంగా మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో శుభ్రతపై ప్రత్యేక డ్రైవ్ ను మంగళవారం నిర్వహించారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పిలుపు మేరకు, మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆదేశాల ప్రకారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ 45, 22వ డివిజన్లలో "మంచిర్యాల శుభ్రత ప్రతి ఒక్కరి ఆరోగ్య భద్రత" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి, జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు పాల్గొన్నారు. మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య-మహేష్, స్థానిక కార్పొరేటర్లు దోమల సునీత-లక్ష్మణ్, కంకణాల రోజా-శ్యామ్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ, 45, 22వ డివిజన్లలో ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను



తెలుసు కున్నామని తెలిపారు. ముఖ్యంగా డ్రైనేజీ సమస్యలు ఉన్నాయని ప్రజలు తెలి యజేసినట్టు పేర్కొన్నారు. ఈ సమస్యలను ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జి. అన్వేష్, ఇతర అధికారులు, కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల ప్రతిభకు 'లెర్నిస్టి' వేదిక

**మంచిర్యాల,31, మార్చి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల పట్టణంలోని జన్మభూమి నగర్‌లోని ఎథిక్ అకాడమీ పాఠశాలలో మంగళవారం నిర్వహించిన "లెర్నిస్టి" అకడమిక్ ఫేర్ విశేషంగా ఆకట్టుకుంది. ప్రీ-ప్రైమరీ, ప్రైమరీ విద్యార్థులు సంవత్సరం పొడవునా నేర్చుకున్న పాఠ్యాంశాలను క్రియేటివ్, వర్కింగ్ మోడల్స్ రూపంలో ప్రదర్శించి తమ ప్రతిభను చాటుకున్నారు. ప్రత్యేకంగా నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ చిన్నారులు స్వయంగా తమ మోడల్స్‌ను వివరిస్తూ సందర్శకులను ఆశ్చర్యానికి గురిచేశారు. ఇంత చిన్న వయస్సు పిల్లలతో ఇలాంటి అకడమిక్ ఫేర్ నిర్వహించడం ఈ ప్రాంతంలో మొట్టమొదటిసారి కావడం విశేషంగా నిలిచింది. విద్యార్థుల ప్రతిభను చూసిన తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తూ పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. కార్యక్రమంలో డైరెక్టర్ చరణ్ రెడ్డి, ప్రిన్సిపాల్ లక్ష్మి




రెడ్డి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ చరణ్ రెడ్డి మాట్లాడుతూ, "పిల్లలు పుస్తకాలకే పరిమితం కాకుండా నేర్చుకున్న విషయాలను అనుభవంతో ప్రదర్శించగలరని 'లెర్నిస్టి' ద్వారా నిరూపించాం" అని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# హైదరాబాద్ నటరాజ కళాక్షేత్రం విద్యార్థుల ప్రతిభకు జాతీయ స్థాయి గుర్తింపు



**జన్నారం,మార్చ్31** **(ప్రజాజ్యోతి** హైదరాబాద్ రవీంద్రభారతిలో కీర్తి అకాడమీ నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో నటరాజ కళాక్షేత్రం (జన్నారం, లక్సెట్టిపేట) విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి బాల పురస్కార్ అవార్డులు అందుకున్నారు. ఈ అవార్డులను మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల చారి చేతుల మీదుగా స్వీకరించడం విశేషంగా నిలిచింది. విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకురాలు డా. నర్మద విద్యార్థులను అభినందిస్తూ భవిష్యత్తులో ఇంకా ఉన్నత స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ విజయంతో నటరాజ కళాక్షేత్రానికి మరింత గౌరవం లభించిందని అన్నారు.

# జంబుల్ దారి గ్రామంలో సీసీ రోడ్ ప్రారంభోత్సవం



**ఆసిఫాబాద్ మార్చి 31 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం లోని జంబుల్ దారి గ్రామపంచాయతీలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో సీసీ రోడ్ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామంలోని ప్రధాన వీధిలో రూ. 4 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఈ రహదారి పనులకు అనుమతి లభించడంతో మంగళవారం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కొముురం పవన్ కొబ్బరికాయ కొట్టి పనులను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి ఈ రహదారి ఎంతో ఉపయోగ పడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గురునులే నారాయణ, యూత్ మండల్ ప్రెసిడెంట్ ఉప్పుల కృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ డికొండ మహేష్, ఉప సర్పంచ్ విట్టల్, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, కరోబార్ హరిదాస్, గ్రామ పెద్దలు కొమరం మధుకర్, వేలాది మధుకర్, అర్క లింబరావ్, అర్క బుజ్జిరావు, ఆత్రం వెంకీ, వేలాది బిక్కు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి భవన్‌లో సీఎంఓఏఐ భేటీ

సమస్యల పరిష్కారానికి చర్యలు




**జైపూర్ మార్చి 31: ప్రజా జ్యోతి** సింగరేణి భవన్‌లో మంగళ వారం సీఎంఓఏఐ నాయకులు సంస్థ ఉన్నతాధికారుల మధ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఉద్యోగుల వివిధ సమస్యలు, పెండింగ్ అంశాలపై చర్చించారు. పే అప్‌గ్రేడేషన్ అంశాన్ని పరిశీలించేందుకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి,ప్రతిపాదనలు త్వరలో సి ఐ ఎల్ కు పంపనున్నట్లు సీఎండీ తెలిపారు. పి ఆర్ పి బకాయిల చెల్లింపుల విషయంలో ముఖ్యమంత్రి కార్యాలయంతో సంప్రదించి త్వరితగతిన పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. మిగిలిన సమస్యలపై త్వరలో స్ట్రక్చర్ మీటింగ్ నిర్వహించి తుది నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. సమావేశంలో పలు ఏరియా కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# మహిళల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట



జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్







**మంచిర్యాల, 31 మార్చి (ప్రజా జ్యోతి):** రాష్ట్రంలోని మహిళల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, ఇతర అధికారులతో కలిసి ఎపిఎంలు, డిపిఎంలు, స్వయం సహాయక సంఘాల మహిళలతో మహాలక్ష్మి పథకం అమలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంతో రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు భారీగా లబ్ధి చేకూరిందన్నారు. రాష్ట్రంలోని ఏ ప్రాంతానికైనా ఉచిత ప్రయాణం చేయగలగడం వల్ల మహిళలకు నగదు పొదుపు అవుతూ, కుటుంబ అవసరాలకు ఉపయోగపడుతోందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకంలో మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ వారి పేరిట గృహాల మంజూరు జరుగుతుందని తెలిపారు. గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500కే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నట్లు వివరించారు. విద్యారంగ అభివృద్ధిలో భాగంగా అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల్లో స్వయం సహాయక సంఘాల మహిళలను భాగస్వామ్యం చేయడం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని తెలిపారు. పాఠశాలల్లో ప్రహరీ గోడలు, వంటశాలలు, త్రాగునీటి సదుపాయాలు, అదనపు గదులు వంటి మౌలిక వసతులు మెరుగుపరిచినట్లు తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం బస్సులను లీజ్‌కు ఇవ్వడం ద్వారా ఆదాయం పొందే అవకాశాలు కల్పిస్తున్నామని, బ్యాంకు లింకేజీ ద్వారా వడ్డీ రహిత రుణాలు అందిస్తున్నామని తెలిపారు. జిల్లా కేంద్రంలో నిర్మిస్తున్న ఇందిరా మహిళ శక్తి భవన్ తుదిదశకు చేరుకుందని, ఇది మహిళల సమావేశాలు, శిక్షణలకు ఉపయోగపడుతుందన్నారు. మహిళలను కుటుంబ పెద్దలుగా గుర్తిస్తూ రేషన్ కార్డులు వారి పేరిట జారీ చేసి సన్నబియ్యం అందిస్తున్నామని, మహిళలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ మహాలక్ష్మి ఉచిత బస్సు సౌకర్యం వల్ల ప్రయాణ ఖర్చులు గణనీయంగా తగ్గాయని తెలిపారు. జన్నారం మండలానికి చెందిన వరలక్ష్మి మాట్లాడుతూ గతంలో ప్రయాణానికి డబ్బుల సమస్య ఉండేదని, ఇప్పుడు ఉచిత ప్రయాణంతో సౌలభ్యం కలిగిందన్నారు. జైపూర్ మండలానికి చెందిన మహిళ సంవత్సరానికి దాదాపు 40 వేల వరకు ఆదా అవుతోందని తెలిపారు. బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామానికి చెందిన లత ఇప్పటివరకు 20 వేల వరకు లబ్ధి పొందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆహారపు అలవాట్లు, జీవన ప్రమాణాల ద్వారనే గ్యాస్ట్రిక్ సమస్యలను నివారించవచ్చు

**యశోద హాస్పిటల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ వైద్యులు శ్రీరామ్**



**మంచిర్యాల ప్రతినిధి మార్చి 31 ప్రజా జ్యోతి** గ్యాస్ట్రో ఎంటరాలజీ సమస్యలను పరిష్కరించడంలో యశోద హాస్పిటల్ లో మల్టీ డిసిప్లినరి విధానం ద్వార తక్కువ ఖర్చుతో చికిత్స అందించడం జరుగుతుందని, ముఖ్యంగా అహరపు అలవాట్లు, జీవన ప్రమాణాల ద్వారనే గ్యాస్ట్రిక్ సమస్యలను నివారించవచ్చని సోమాజిగూడ యశోద హాస్పిటల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ వైద్యులు శ్రీరామ్ శ్రీకాకులపు అన్నారు. మంగళవారం మంచిర్యాల పట్టణంలోని నార్త్ ఇన్ హోటల్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో అయన మాట్లాడారు. మంచిర్యాల జిల్లా నుండి సోమాజిగూడ లో గల యశోద హాస్పిటల్ లో అత్యాధునిక గ్యాస్ట్రో ఎంటరాలజీ చికిత్సలను పొందుతున్నారని తెలిపారు. అనుభవజ్ఞులైన వైద్య నిపుణులతో పేషెంట్లకు వైద్య చికిత్సలు అందించడం జరుగుతుందని ఇప్పటికే అనేకమైనటువంటి చికిత్సలను విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈమధ్య క్రానిక్ పాంక్రియాటైటిస్తో బాధపడుతున్న 13 ఏళ్ల బాలిక గత కొన్ని నెలలుగా తీవ్రమైన కడుపునొప్పితో ఇబ్బంది పడుతుందని, పూర్తి పరీక్షల తర్వాత ఈ ఆర్ సి పి ప్రక్రియ ద్వారా పాంక్రియాటిక్ సెట్టింగ్ చేయడం జరిగిందని, గత ఆరు నెలలుగా ఎలాంటి నొప్పి లేకుండా ఆరోగ్యం వంతంగా జీవనం గడుపుతోందన్నారు. అంతేకాకుండా 75 ఏళ్ల వృద్ధుడు కాలేయ వ్యాధితో తీవ్రమైన రక్తపువాంతులతో ఆస్పత్రిలో చికిత్స కోసం రావడం జరిగిందని, అత్యవసర మెడికల్ టీం వెంటనే ఎండోస్కోపి నిర్వహించి, రక్తస్రావాన్ని అరికట్టడం జరిగిందని, దీంతో కేవలం గంటల వ్యవధిలోనే ఆ వ్యక్తి పరిస్థితి మెరుగుపడిందన్నారు. అనంతరం రెండు రోజుల తర్వాత హాస్పిటల్ నుండి డిశ్చార్ చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా గ్యాస్ట్రో సమస్యలు ఏర్పడినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని తెలిపారు. పేషంట్లకు మెరుగైన చికిత్స అందించడంలో భాగంగా ప్రతినెల మంచిర్యాలలో రోగులకు ఫాలో ఆఫ్ సేవలను అందించడం జరుగుతుందన్నారు. దీంతో ప్రతిసారి హైదరాబాదుకు రావలసిన అవసరం లేకుండా ఇక్కడే నాణ్యమైన చికిత్సను పొందుతున్నారని తెలిపారు. రోగులకు కేవలం చికిత్స అందించడమే కాకుండా వారి దీర్ఘకాలిక ఆరోగ్యాన్ని మరియు జీవన ప్రమాణాలను పెంపొందించడమే తమ లక్ష్యం అని వైద్యులు తెలిపారు. ఈ సమావేశంలో సీనియర్ మేనేజర్ గిరెడ్డి సుధీర్ రెడ్డి,పొన్నాల రాజు పాల్గొన్నారు.

## కల్తీ తెల్లకల్లు కృత్రిమ కల్లు తో కలవరం

**జిల్లాలో జోరుగా కల్తీకల్లు వ్యాపారం**



కొమరం భీం జిల్లా ప్రతినిధి మార్చ్ 31 ప్రజా జ్యోతి కొమురం భీం జిల్లాలో కల్తీ తెల్ల కల్లు వ్యాపారం జిల్లా మొత్తాన్ని కలవరనికి గురిచేస్తుంది అనడంలో సందేహం లేదంటున్న స్థానిక ప్రజానీకం గ్రామీణ ప్రాంతాల్లో ప్రకృతి సహజసిద్ధంగా ఈత తాటి చెట్ల నుండి సేకరించిన పానీయాన్ని నిజమైన గౌడ గీత వృత్తిదారులు రోజు పొద్దుంతటా కష్టపడి చెట్లనుండి సేకరించిన సహజ స్థితమైన పాణ్యాన్ని అమ్ముకొని తమ కుటుంబాన్ని పోషించు కొంటున్నా గౌడ్ గీత వృత్తిదారులకు తీరని అన్యాయం కృత్రిమంగా తయారుచేసిన కల్తీ తెల్ల కల్లు పట్టణ ప్రజలను గ్రామీణ పల్లె ప్రజలను కలవరపెడుతుంది జిల్లాలో కల్తీ తెల్ల కల్లు ను అరికట్టే విషయంలో అధికారులు నిమ్మకు నీ రక్తనట్లు ఉండడం పలు అనుమానాలకు దారితీస్తున్న వైనం అరికట్టాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులు చూసి చూడనట్లు కాగజ్ నగర్ పట్టణంలో కళ్ళు డిపోలో కల్తీ తెల్ల కళ్ళు ఏరులై పారుతున్న పట్టించుకునే అరికట్టే అధికారులు లేకపోవడం చర్చ నీ అంశం జిల్లాలో ప్రజల ప్రాణాల పట్ల పట్టింపు లేకపోవడం జిల్లాలో ఉన్నత అధికారులు ప్రజాసేవ పత్రికల్లో ఫోటోలకు ఫోజులు ఇవ్వడమే తప్ప ప్రజలకు పనిచేసింది ఏమీ లేదు జిల్లాలో గల సహజ సంపదను దోచుపెట్టడం దాచుకోవడం తప్ప ప్రజల సమస్యల పైన పట్టింపు లేకపోవడం సాక్షాత్తు జిల్లా పాలనాధికారి ప్రజా సమస్యల పైన తమ కార్యాలయానికి వచ్చిన అర్జీదారుల వినతి పత్రాలను చూసే ఓపిక తీసుకునే ఓపిక లేకపోవడం జిల్లాలో చర్చ నియాంశంగా మారిన వైనం జిల్లాలో గల వివిధ శాఖల ఉన్నతాధికారులు ఇన్చార్జ్ పేరుతో తమ శాఖ తో పాటు వేరే శాఖల బాధ్యతలు ఉండటంతో ఇదే అదునుగా భావిస్తూ జిల్లాలో కిందిస్థాయి అధికారుల పని పరిశీలనలో భాగంగా తమకు నెలవారి మామూళ్ల ఇవ్వాల్సిందేనని హుకుం జారీ చేసిన ఓ శాఖ అధికారి పనితీరు జిల్లాలో కల్తీ కళ్ళు లాగా కలవర పెడుతున్న పరిస్థితి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కొమురం భీం జిల్లాలో ఉన్నత అధికారుల పనితీరును ప్రత్యేక పరిశీలనలో పరిశీలించి ప్రజలను పట్టించుకోని అధికారులను జిల్లా నుండి వెంటనే తొలగించి జిల్లా అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందంటున్నా స్థానికులు

## ఏప్రిల్ 2న మండలంలో ప్రత్యేక గ్రామ సభలు



**జైపూర్ మార్చి 31 ప్రజా జ్యోతి జైపూర్:** ప్రజా పాలన 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 2న మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీలో ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో జి. సత్యనారాయణ, ఎంపీవో శ్రీపతి బాపురావు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి గ్రామానికి ప్రత్యేక అధికారులను నియమించినట్లు పేర్కొన్నారు. గ్రామ సభల్లో ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనులు, 99 రోజుల ప్రగతి వివరాలు ప్రజలకు తెలియజేయనున్నారు. ఇందిరమ్మ ఇళు.., గృహ జ్యోతి, గ్యాస్ సబ్సిడీ, పెన్షన్లు, మౌలిక సదుపాయాల నిర్మాణం వంటి అంశాలను వివరించనున్నారు. సర్పంచులు, వార్డు సభ్యులు అధికారులు సమన్వయంతో ఈ సభలను విజయవంతం చేయాలని సూచించారు.

# అమెరికా సామ్రాజ్యవాద విధానాలు నశించాలి

ఇరాన్‌పై యుద్ధం ఆపాలి

రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు నిరాశ మిగిల్చాయి

జిల్లా అభివృద్ధి, పెండింగ్ ప్రాజెక్టులపై కేటాయింపులు ఎంత?

విలేకరుల సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వేస్లీ

**మంచిర్యాల, 31,మార్చి (ప్రజా జ్యోతి):**సిపిఎం పార్టీ మంచిర్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పూలే భవన్‌లో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వేస్లీ మాట్లాడుతూ, అమెరికా అనుసరిస్తున్న సామ్రాజ్యవాద విధానాలు ప్రపంచ శాంతికి తీవ్రమైన ముప్పుగా మారాయని అన్నారు.అమెరికా తన ఆయుధ వ్యాపారాన్ని విస్తరించు కోవడం కోసం ఇతర దేశాలపై పెత్తనం ప్రదర్శిస్తూ, యుద్ధ వాతావరణాన్ని సృష్టిస్తోందని విమర్శించారు. వెనిజులా, ఇరాన్, క్యూబా వంటి దేశాలపై కవ్వింపు చర్యలు చేపడుతూ అంతర్జాతీయ న్యాయ సూత్రాలను ఉల్లంఘిస్తున్నదన్నారు. ప్రపంచాన్ని ఏకధృవంగా మార్చే దిశగా అమెరికా ప్రయత్నాలు కొనసాగు తున్నాయని ఆరోపించారు. యుద్ధాల ప్రభావం ప్రపంచవ్యాప్తంగా ప్రజలపై పడుతోందని, గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగి భారతదేశంలోనూ సాధారణ ప్రజల జీవన వ్యయం అధికమవుతోందని,ఎక్కడో జరిగే యుద్ధాల వల్ల మన దేశంలో సరుకుల ధరలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధానాలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని విమర్శించారు. భారతదేశం స్వతంత్ర విదేశాంగ విధానాన్ని అనుసరించి, అమెరికా ఒత్తిడులకు లోనుకాకుండా ప్రజలపై భారాలు పడకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఉపాధి, ఉద్యోగా లను రక్షించాల్సిన అవసరం ఉందన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల




హామీలను అమలు చేయాలని, అంగన్వాడీ, ఆశా కార్మికులు నిర్వహించిన "చలో హైదరాబాద్" కార్యక్రమంపై పోలీసులు దాడులు చేయడం దుర్మార్గమని ఖండించారు. కార్మికులు, ఉద్యోగులు చేస్తున్న న్యాయమైన పోరాటాలకు సిపిఎం సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బందారి రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు నిరాశ కలిగించాయని అన్నారు. మంచిర్యాల జిల్లా అభివృద్ధి, కాళేశ్వరం ముంపు సమస్య, పెండింగ్ ప్రాజెక్టుల నిర్మాణా నికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని నిధులు కేటాయించా యో ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. పోడు భూములపై సాగు చేస్తున్న ఆదివాసులకు హక్కు పత్రాలు ఇవ్వకుండా అటవీ శాఖ అధికారులు ఇబ్బందు లకు గురిచేస్తున్నారని విమర్శించారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళు పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పైల్ల ఆశయ్య, జిల్లా కార్యదర్శి సంకె రవి, కె. అశోక్, ఎ. పున్నం, బోదంకి చందు, జి. ప్రకాష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, ఉమారాణి, మల్లేశ్వరి, లింగన్న, రంజిత్ కుమార్, శ్రీనివాస్, ప్రేమ్ కుమార్, రాజారాం తదితరులు పాల్గొన్నారు.

## దోమల దాడి, దుర్వాసనతో నరకయాత్రగా మారిన డ్రైనేజీ



**ఆసిఫాబాద్ మార్చి 31 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ మునిసిపల్ పరిధిలోని 18వ వార్డ్‌లోని డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా దుర్గత పరిస్థితిలో ఉంది. వార్డు లోని డ్రైనేజీలలో పేరుకుపోయిన చెత్త, కుప్పకూలిన గాలి, మరియు దుర్వాసన కారణంగా స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రాంతంలోని ప్రజలు చెబుతున్నారేమంటే, డ్రైనేజీ చుట్టూ దోమల సమూహం స్వైరవిహారం చేస్తూ రోగాల కారణమవుతున్నందున ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొందరు నివాసితులు ఈ పరిస్థితిని "నరకయాత్ర" గా వర్ణిస్తూ, స్థానికులను దోమల కాట్లు మరియు గాలిలో మిగిలిన కుర్రాళ్ల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు.స్థానికులు మునిసిపల్ అధికారులు వెంటనే చర్యలు తీసుకొని, డ్రైనేజీలోని చెత్తను తొలగించి, పరిసర ప్రాంతాల్లో శుభ్రతను కల్పించాలని కోరుతున్నారు. ఆవేదన వ్యక్తం చేసిన ప్రజలు, "మన ఆరోగ్యం మించినది ఏమీ లేదు. దీని పరిష్కారం కోసం అధికారుల వెంటనే దృష్టి అవసరం" అని పేర్కొన్నారు.ప్రస్తుతం 18వ వార్డ్‌లోని డ్రైనేజీ సమస్యకు సత్వర పరిష్కారం దరఖాస్తు అవుతుందో లేదో అనేది ప్రాంతీయ ప్రజల వాతావరణ పరిస్థితిపై నేరుగా ప్రభావం చూపుతుందని స్థానికులు భావిస్తున్నారు.

## వైద్యం కోసం దాతల సహాయం కోరుతున్న బాధిత కుటుంబం



**కేరమేరి మార్చి 31ప్రజా జ్యోతి** కెరామెరి మండలం గోయగాం గ్రామానికి చెందిన సొనుర్లే మంజుల కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో చిక్కుకుంది. ఆమె భర్త సంజీవ్ గత కొన్ని నెలలుగా మాత్రపిడాల వ్యాధితో బాధపడుతూ, పక్షవాతం బారిన పడినట్లు తెలిసింది. ఆర్థిక స్థోమత లేకపోవడంతో సరైన వైద్యం పొందలేక కుటుంబం ఇబ్బందులు ఎదుర్కొంటోంది. కూలి పనులపై ఆధారపడి జీవనం సాగిస్తున్న ఈ కుటుంబానికి ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. ఎటువంటి ఆస్తులు లేకపోవడంతో వైద్య ఖర్చులు భరించడం కష్టంగా మారింది. ఈ నేపథ్యంలో దాతలు, మాలి సంఘం నాయకులు, పూలే సేవ సమితి సభ్యులు సహా మనసున్నవారు ముందుకు వచ్చి సహాయం చేయాలని కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు. సహాయం అందించదలచిన వారు ఫోన్‌పే, గూగుల్‌పే, పేటీఎం ద్వారా 9701598680, 9676763622 నంబర్లకు సంప్రదించవచ్చని తెలిపారు.

## మళ్లీ కే.సి.ఆర్ రావాలి చెన్నూర్‌లో సుమన్ గెలవాలి

రామారావుపేట భక్తుల పాదయాత్ర



**జైపూర్ మార్చి 31 ప్రజా జ్యోతి** జైపూర్ మండలంలోని రామా రావుపేట గ్రామానికి చెందిన హనుమాన్ స్వామి భక్తులు ప్రత్యేక పాదయాత్ర చేపట్టారు. తెలంగాణలో మళ్లీ కే.సి.ఆర్ నాయకత్వం రావాలని, చెన్నూర్ నియోజకవర్గంలో బాల్క సుమన్ మళ్లీ ఎమ్మెల్యేగా గెలవాలని కోరుతూ భక్తులు తమ భక్తిని, అభిమానం వ్యక్తం చేశారు.రామారావుపేట గ్రామం నుంచి కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానం వరకు పాదయాత్రగా వెళ్లిన భక్తులు మార్గమధ్యంలో భజనలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రం లో బీఆర్ఎస్ పార్టీ పునరాగమనం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గొల్ల మధుకర్, జబర్దస్త్ రమేష్‌తో పాటు బీఆర్ ఎస్ నాయకులు, స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హెడ్ ఆఫీస్ ముట్టడి లో పాల్గొన్న శ్రీరాంపూర్ ఏరియా ఏఐటియుసి నాయకులు



**మంచిర్యాల, 31, మార్చి (ప్రజా జ్యోతి):** "సేవ్ సింగరేణి పోరు జాత" కార్యక్రమంలో భాగంగా కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ముందు నిర్వహించిన ముట్టడి కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా నుంచి కూడా ఏఐటి యుసి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. సింగరేణిలో కార్మికుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఆధ్వర్యంలో మార్చి 18 నుంచి 30 వరకు గోలేటి నుండి కొత్తగూడెం వరకు "సేవ్ సింగరేణి పోరు జాత" నిర్వహించామని నాయకులు తెలిపారు. ఈ నేపథ్యంలో నిర్వహించిన ముట్టడి కార్యక్రమంలో సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాలకు చెందిన కార్మికులు, ఉద్యోగులు, ఏఐటియుసి నాయకులు, కార్యకర్తలు విశేషంగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు పలు డిమాండ్లను ప్రభుత్వానికి, యాజమాన్యానికి ముందుంచారు. ముఖ్యంగా సింగరేణికి రావాల్సిన రూ. 50 వేల కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలని, కొత్త గనులను ప్రారంభించాలని, మెడికల్ బోర్డును తక్షణమే నిర్వహించాలని, విజిలెన్స్ కేసుల కారణంగా మారుపేర్లతో ఉన్న కార్మికుల డిపెండెంట్లకు ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే, ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించకపోతే సమ్మెకు పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ ముట్టడి కార్యక్రమంలో సిపిఐ జాతీయ కార్యదర్శి డా. కే. నారాయణ, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్‌తో పాటు మిర్యాల రంగయ్య, కే. సారయ్య, మద్ది ఎల్లా గౌడ్, వై.వి. రావు, వీరభద్రం, ముస్కె సమ్మయ్య, వంగ వెంకట్ తదితర నాయకులు, బ్రాంచి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందిన ఉద్యోగులను సన్మానించిన టీబీజీకేఎస్ నాయకులు



**మంచిర్యాల, 31,మార్చి (ప్రజా జ్యోతి):**మంచిర్యాల జిల్లా శ్రీరాం పూర్ ఏరియాలోని ఎస్ఆర్పీ సీహెచ్పీ లో మంగళవారం నిర్వ హించిన పదవి విరమణ కార్యక్ర మంలో మెకానికల్ ఫోర్మన్ లక్ష్మయ్యను తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) నాయకులు ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమాన్ని సంఘం ఫిట్ సెక్రటరీ అంధే రాజ్‌కుమార్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ కాసరపు లక్ష్మణ్ ఆధ్వర్యంలో నిర్వహించా రు.ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, సెంట్రల్ నాయకులు బుస్సా రమేష్, గడ్డం మహిపాల్ రెడ్డి, ఏరియా జాయింట్ సెక్రటరీ శ్రీనివాసాచారి హాజరయ్యారు. సీనియర్ నాయకులు ఒధేలు, సంపత్, సమ్మయ్య, ఫకూర్, రాజేందర్ రమణ రెడ్డి, శివ, కిష్టయ్య, వెంకటస్వామి, అశోక్, మోహన్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా, శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్‌లో ఎలక్ట్రికల్ ఫోర్మన్ భాస్కరరావు పదవి విరమణ సందర్భంగా కూడా టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి, ఏరియా ఉపాధ్యక్షుడు బండి రమేష్, బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి గడ్డం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు హెడోవర్‌మెన్ అంజనేయులు, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ జంగా రమేష్, ఏరియా నాయకులు రామగిరి సంపత్, క్రాంతి, పవన్ పాల్గొన్నారు. అలాగే ఓపెన్ కాస్ట్ జనరల్ షిఫ్ట్ మరియు షిఫ్ట్ ఇన్‌చార్జ్‌లు బుర్ర శ్రీనివాస్, వెంకన్న, రాజకుమార్, మేకల రవి, సిహెచ్‌పి నుండి అగ్గు తిరుపతి (ఫిట్టర్), జక్కుల సదానందం (వెల్డర్), బియ్యాల మల్లేష్ తదితరులు హాజరై పదవి విరమణ పొందిన ఉద్యోగులను అభినందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సంస్థ అభివృద్ధికి పదవి విరమణ పొందిన ఉద్యోగులు అందించిన సేవలు అమూల్యమని, వారి సేవలను స్మరించుకుంటూ ఇలాంటి సన్మానాలు నిర్వహించడం ఆనందదాయకమని తెలిపారు.

# అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలి







**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య**

**మంచిర్యాల, 31, మార్చి (ప్రజా జ్యోతి):**ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అభివృద్ధి పనులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య సూచించారు. మంగళవారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని 24వ డివిజన్ నస్పూర్ ప్రాంతంలో తాళ్లపల్లి, సింగాపూర్, గుత్తేదారుపల్లి ప్రాంతాలను మున్సిపల్ కమిషనర్ అన్వేష్‌తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య నిర్వహణ, అభివృద్ధి పనుల అమలు తీరును సమీక్షించిన ఆయన, బయో మైనింగ్ పనులను సమర్థవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఆండాళమ్మ కాలనీ డంపింగ్ యార్డులో చేపట్టిన బయో మైనింగ్ పనులు పూర్తయిన నేపథ్యంలో మిగిలిన ప్రాంతాల్లో కూడా వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. తాళ్లపల్లి, సింగాపూర్ రిహాబిలిటేషన్ మరియు రీసెటిల్మెంట్ కాలనీలలో పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించి, మురుగు కాలువల నిర్వహణను మెరుగుపరచాలని, క్రమం తప్పకుండా శుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు తెలిపారు. డివిజన్ మొత్తాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై స్థానిక ప్రజలతో మాట్లాడి వివరాలు తెలుసుకున్న అదనపు కలెక్టర్, రుణాల మంజూరులో ఎదురవుతున్న ఇబ్బందులు, పారిశుద్ధ్య సమస్యలపై వెంటనే స్పందించారు. సంబంధిత అధికారులతో చర్చించి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు క్షేత్రస్థాయిలో పని చేయాలని, అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందేలా పర్యవేక్షణ చేయాలని స్పష్టం చేశారు. అనంతరం నెన్నెల మండలం లోని గ్రామపంచాయతీలను సందర్శించి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక అమలును సమీక్షించారు. చెత్త సేకరణ, అంతర్గత రహదారుల శుభ్రత, మురుగు కాలువల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. గ్రామ పరిసరాలు పరిశు భ్రంగా ఉండేలా క్రమం తప్పకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన ఆయన, లబ్ధిదారులు నిబంధనల ప్రకారం నిర్ణీత విస్తీర్ణంలో ఇళ్ల నిర్మాణం చేపట్టేలా అవగాహన కల్పించాలని సూచించారు. బిల్లుల మంజూరులో ఆలస్యం జరుగుతున్నట్లు లబ్ధిదారులు తెలియ జేయడంతో వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రేషన్ కార్డులు, గృహ జ్యోతి తదితర సంక్షేమ పథకాల అమలును సమీక్షించి, వాటి నిర్వహణలో తలెత్తిన సమస్యలను త్వరిత గతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ 24వ డివిజన్ కార్పొరేటర్, నెన్నెల మండల పరిషత్ అభివృద్ధి అధికారి సై, మండల పంచాయతీ అధికారి శ్రీనివాస్, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి సందర్భంగా ఆసిఫాబాద్ జిల్లాలో పటిష్ట భద్రతా ఏర్పాట్లు



**ఆసిఫాబాద్ మార్చి 31 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన నెలవారీ నేర సమీక్షలో జిల్లా ఎస్పీ నితిక పంత్ హనుమాన్ జయంతి సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు, డయల్ 100 కాల్స్‌కు వెంటనే స్పందన అవసరాన్ని హైలైట్ చేశారు. ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు, బాధితులకు తక్షణ న్యాయం అందించమని, బ్లూ కోల్ట్స్ వాహనాల ద్వారా గస్తీ బలోపేతం చేయమని ఆదేశించారు. అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు, ముఖ్య ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం, రోడ్డు భద్రతా ప్రచారాలు చేపట్టడం వంటి సూచనలూ ఇచ్చారు. పెండింగ్ కేసుల పరిష్కారం కోసం న్యాయాధికారులతో సమన్వయం కొనసాగిస్తూ, స్టేషన్ పరిధిలో నాకాబంది, కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. సమావేశంలో ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్, కాగజ్‌నగర్ డిఎస్పీ వాహిదుద్దీన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి: నిరుపేదలకు ఆర్థిక మద్దతు

**ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆజ్మీరా**



**ఆసిఫాబాద్ మార్చి 31 ప్రజా జ్యోతి** నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం లాంటిదని ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆజ్మీరా శ్యామ్ నాయక్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన ఆసిఫాబాద్ కేంద్రంలోని కార్యాలయంలో అనారోగ్య కారణాలతో వైద్యం పొందిన బాధితులకు ఆర్థిక సహాయం చెక్‌లుగా పంపిణీ చేశారు.

**చెక్ పంపిణీ వివరాలు:**

కెరమెరి మండలం, రింగన్ ఘాట్ గ్రామం: లేనుగురే సజాన్ – – రూ. 48,000/-

ఆసిఫాబాద్ మండలం, రహపల్లి: పెద్దపల్లి కళ్యాణి -- రూ. 20,000/-

రెబ్బెన మండలం, నారాయణ పూర్ గ్రామం: దుర్గం మొండి -- రూ. 15,000/-

ఈ సందర్భంలో శ్యామ్ నాయక్ మాట్లాడుతూ, "ఆపదకాలంలో నిరుపేదలను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుం టుంది. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అందించే పథకాలు చేరేలా కృషి చేస్తాము" అని అన్నారు. సహాయం పొందిన లబ్ధిదారులు ప్రభుత్వానికి మరియు శ్యామ్ నాయక్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మంగ, వైస్ చైర్మన్ గాజుల రవీందర్, డైరెక్టర్ విశ్వనాథ్, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కుర్సింగ శోభన్, సీనియర్ నాయకులు ఎం.డి. నిజాం, నారాయణ పూర్ మాజీ సర్పంచ్ వెంకటేష్ పాల్గొన్నారు.

# వడగళ్ల వాన రహదారికి అడ్డంగా పడిపోయిన చెట్లు

**నేరడిగొండ మార్చి 31( ప్రజాజ్యోతి):** నేరడిగొండ మండలంలో సోమవారం రాత్రి 10 గంటలకు ఉరుములు, మెరుపులతో ఈదురు గాలులతో అకాల వర్షం కురిసి జనజీవనాన్ని అతలాకుతలం చేసింది. ఒక్కసారిగా వాతావరణం మారిపోవడంతో మండలంలోని పలు గ్రామాల్లో భారీ గాలివాన బీభత్సం సృష్టించింది. బలమైన ఈదురు గాలుల ప్రభావంతో బొరిగాం గ్రామ పరిధిలోని దూడగండి సమీపంలో, వాంకడి గ్రామ సమీపంలోని ప్రధాన రహదారిపై భారీ చెట్లు విరిగి నేలకూలాయి. చెట్లు రహదారిపై అడ్డంగా పడిపోవడంతో వాహన రాకపోకలు కొంతసేపు పూర్తిగా నిలిచిపోయాయి. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు, ఆటో డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రాత్రి వేళలో ఈ ఘటన జరగడంతో ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. కొంతసేపు వాహనాలు రహదారిపైనే నిలిచిపోవడంతో డ్రైవర్లు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాల్సిన పరిస్థితి ఏర్పడింది. సమాచారం అందుకున్న వెంటనే సంబంధిత అధికారులు, సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టారు. యంత్రాల సహాయంతో రహదారిపై పడిన చెట్లను కోసి పక్కకు తొలగించారు. దీంతో కొంతసేపటి



తరువాత వాహన రాకపోకలు పునరుద్ధరించబడ్డాయి. ఈదురు గాలుల కారణంగా మండలంలోని మరికొన్ని ప్రాంతాల్లో కూడా చెట్ల కొమ్మలు విరిగిపడి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగినట్లు స్థానికులు తెలిపారు. అయితే ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. అకాల వర్షం, గాలివానల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చెట్ల కింద నిలబడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.

# ఆదిలాబాద్ మున్సిపల్ అభివృద్ధికి పెద్దపీట







**రూ. 158 కోట్లతో ఆదిలాబాద్ మున్సిపల్ బడ్జెట్ ప్రతిపాద నలు**

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 31, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నా రు. మంగళవారం స్థానిక ము న్సిపల్ కార్యాలయంలో 202 6-27 ఆర్థిక సంవత్స రానికి సంబంధించిన వార్షిక బడ్జెట్ సమావేశాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష తో కలిసి ఆయన నిర్వహించారు. ఈ సమావేశంలో రాబోయే ఆర్థిక సంవత్సరానికి సంబం ధించిన ఆదాయ వ్యయాలపై సుదీర్ఘంగా చర్చించి, మొత్తం రూ. 157.97 కోట్లతో (సుమా రు రూ. 158 కోట్లు) అంచనా ఆదాయ వ్యయాలకు కౌన్సిల్ ఆమోదంతో ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో కలెక్టర్ రా జర్షి షా మాట్లాడుతూ మున్సి పాలిటీ పురోభివృద్ధిలో బడ్జెట్ అత్యంత కీలకమని, గత ఆర్థి క సంవత్సరంలో నిర్దేశించుకు న్న లక్ష్యాలను ఎంతవరకు చే రుకున్నామో సమీక్షించుకుం టూ, కొత్త సంవత్సరానికి తగి న ప్రణాళికలు రూ పొందించా లని సూచించారు. మున్సిపా లిటీ ఆదాయ వనరులను పెం చుకోవడంతో పాటు, అనవ సర ఖర్చులను తగ్గించు కోవా లని కలెక్టర్ సూచించారు. ము న్సిపాలిటీలో పారిశుధ్యం, మంచినీటి సరఫరా, వీధి దీ పాల నిర్వహణ వంటి మౌలిక సదుపాయాలకు అత్యంత



ప్రా ధాన్యత ఇస్తున్నట్లు తెలిపా రు. అమృత్ పథకం కాలపరి మితిని మరో ఏడాది పొడిగిం చినట్లు, దీని ద్వారా పెండింగ్ లో ఉన్న డ్రైనేజీ, మంచినీటి పనులను పూర్తి చేస్తామని తె లిపారు. పారిశుధ్య నిర్వహణ లో భాగంగా కార్మికుల జీ తా లు, వాహనాల నిర్వహణ కో సం బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించినట్లు వివరించారు. గ్రీన్ బడ్జెట్ కింద మున్సిపల్ చట్టం ప్రకారం 10% నిధుల ను పచ్చదనం పెంచడానికి కేటాయించడం జరిగిందన్నారు. ప్రభుత్వ గ్రాంట్లు, మున్సి పల్ సొంత ఆదాయం మధ్య సమతుల్యత పాటిస్తూపారద ర్శకమైన బడ్జెట్‌ను రూపొందించాలని అధికారులను ఆదే శించారు. కౌన్సిల్ సభ్యులు బడ్జెట్ అంశాలపై చర్చించి, వా ర్డుల్లోని సమస్యల పరిష్కారా నికి కృషి చేయాలని కోరారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక అమలులో వార్డు కౌన్సిలర్లు చురుకైన పాత్ర పోషించాలని, జిల్లా యంత్రాంగం తరపున మున్సిపాలిటీకి పూర్తి సహకారం ఉంటుందని కలెక్టర్ హామీ ఇచ్చారు. మున్సిపల్ చైర్ ప ర్సన్ మాట్లాడుతూ, వార్డుల వారీగా వెనుకబడిన ప్రాంతా లు, విలీన గ్రామాల్లో అభివృ ద్ధి పనుల కోసం బడ్జెట్ లో ప్ర త్యేకంగా నిధులు కేటాయించి నట్లు తెలిపారు. కొత్తగా విలీనమైన ప్రాంతాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు స్మశాన వాటికల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వ నున్నామని, మున్సిపాలిటీకి వచ్చే ఆదాయ వనరులైన ఆ స్తి పన్ను, నల్లా పన్ను ఖాళీ స్థ లాల పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారు లను ఆదేశించారు. అందరి సహకారంతో పట్టణాన్ని మ రింత అభివృద్ధి చేసుకుందా మని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రాజు, వైస్ చైర్మన్ రోహిత్, వార్డుల కౌన్సిలర్లు, మున్సిపల్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పా ల్గొన్నారు.

## ఎంపీడీవో ప్రాథమిక తనిఖీలు



**లక్ష్మణ చాంద, మార్చి 31 (ప్రజా జ్యోతి)** మండలంలో లక్ష్మణ చాంద ఎంపీడీవో రాథోడ్ రాధ మంగళవారం రోజున ప్రాథమిక తనిఖీలను నిర్వహించారు. చింతల్ చాంద గ్రామపంచాయతీలో వివో భవనము మరియు ప్రాథమిక పాఠశాల నర్సరీ లను సందర్శించారు. అనంతరం చామనపల్లి రామ మందిరంలోని సామూహిక మరుగు దొడ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. నాణ్యత గల భవన నిర్మాణాలను చేపట్టాలి అని అన్నారు. అలాగే నర్సరీని పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఓడ్నాల వెంకట్, లక్ష్మీ సుదర్శన్ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**ముందస్తు అనుమతులు లే కుండా ప్రజా బహిరంగ కార్య క్రమాలు, సభలు, ర్యాలీలు నిషేధం**

**ఈనెల 30 తారీఖు వరకు నిబంధనలు వర్తిస్తాయి**

**నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవు**

**ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా ఎస్పీ**



**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 31, (ప్రజా జ్యోతి)** శాంతి భద్రతల పరిరక్షణ దృ శ్య, జిల్లాలో ఎలాంటి అసాం ఘిక కార్యక్రమాలు, అవాంఛ నీయ సంఘటనలు చోటు చే సుకోకుండా, ముందస్తు జాగ్ర త్త చర్యల్లో భాగంగా, జిల్లాలో ఉన్న ప్రశాంత వాతావరణం భంగం కాకుండా, సవ్యంగా కొ నసాగించడానికి ఏప్రిల్ ఒకటి నుండి 30 వరకు జిల్లా వ్యా ప్తంగా 30 పోలీస్ ఆక్ట్ అమ లులో ఉంటుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలియజేశా రు. ఈ మేరకు మంగళవారం స్థానిక పోలీసు ముఖ్య కార్యా లయం నుండి ప్రకటన విడు దల చేస్తూ వివరాలను వెల్ల డించారు. ఈ సందర్భంగా జి ల్లా ఎస్పీ మాట్లాడుతూ 30 పోలీస్ ఆక్ట్ – 1861 అమల్లో ఉన్నందున జిల్లాలో డిఎస్పి లేదా ఆ పై స్థాయి అధికారుల నుండి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ప్రజా సమా వేశాలు, ఊరేగింపులు, ధర్నా లు, బహిరంగ సభలు, ప్రజలు గుమి గుడి ఉండే విధంగా కా ర్యక్రమాలు నిర్వహించరాదని, సన్నాహాలు చేయరాదని తెలి పారు. నిషేధిత ఆయుధాలు, కత్తులు, కర్రలు, దుడ్డు కర్రలు, తుపాకులు, పేలుడు పదార్థా లు, దురుద్దేశంతో నేరాలను ఉసిగొలిపేటువంటి ఆయుధా లు కలిగి ఉండరాదని తెలి పా రు. ప్రజా జీవనానికి ఇబ్బంది దారి తీసే ప్రజా సమావేశాలు, జన సమూహం లాంటివి పూ ర్తిగా నిషేధించబడ్డాయని తెలి పారు. అధిక శబ్దం వచ్చే స్పీకర్లు, డీజేలు వంటివి వాటి కి అనుమతులు లేవని తెలి పారు. ప్రచార రథాలు, మైకు లు, తదితర అధిక శబ్దం పరిక రాలు నిషేధించబడ్డాయని సూచించారు. చట్ట ప్రకారం జారీ చేసిన ఆదేశాలను ఎవ రైనా ఉల్లంఘిస్తే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతా రని సూచించారు. నిషేధంలో ఉన్న నిబంధనలను తప్పని సరిగా ప్రతి ఒక్కరు పాటించా లని తెలిపారు. ఎలాంటి కార్య క్రమాలు నిర్వహించాలన్న ముందస్తుగా దరఖాస్తు చేసు కొని అనుమతులను పొందా లని సూచించారు. నిబంధన లను అతిక్రమించి ఉల్లంఘిం చిన వారిపై చట్ట ప్రకారం చర్య లు తీసు కో బడతాయని హె చ్చరించారు.

# బాసరలో దేవాదాయ శాఖ కమిషనర్ పర్యటన





**బాసర మార్చ్ 31 (ప్రజా జ్యోతి)** నిర్మల్ జిల్లా బాసర పుణ్యక్షేత్రం లో దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు మంగళవారం విస్తృతంగా పర్యటించారు ఈనెల 6న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాసర పర్యటన ను దృష్టిలో ఉంచుకొని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మరియు ఇతర అధికారులతో కలిసి ఏర్పాట్లను సమీక్షించారు వచ్చే సంవత్సరం జూన్‌లో జరగనున్న గోదావరి పుష్కరాలు, అలాగే రూ.100 కోట్లతో చేపట్టనున్న బాసర ఆలయ మాస్టర్ ప్లాన్ పనుల ప్రారంభోత్సవానికి సంబంధించి ముందస్తు ఏర్పాట్లపై కమిషనర్ అధికారులతో చర్చించారు. అభివృద్ధి పనులకు సంబంధించిన స్థలాలను ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం గోదావరి నది తీరంలోని ఘాట్లను సందర్శించి, 2027 జూన్‌లో జరిగే పుష్కరాల సందర్భంగా భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.

**అమ్మవారిని దర్శించిన కమిషనర్:**

పర్యటనలో భాగంగా కమిషనర్ హనుమంతరావు శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు అర్చకులు మంగళ వాయిద్యాలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం కుంకుమార్చన చేసి హారతి ఇచ్చారు.ఈ సందర్భంగా ఆలయ ఈవో విజయరామా రావు ఏ ఈ ఓ గంగా శ్రీనివాస్ కమిషనర్‌ను పట్టు వస్త్రాలతో సత్కరించి, అమ్మవారి చిత్రపటంతో పాటు ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

# చాందా-టి గ్రామంలో 'సాయి వినాయక ఇండస్ట్రీస్' ప్రారంభం





**పిఎం ఈ జి పి పథకం కింద యూ నిట్‌ను ప్రారంభించిన క లెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 31, (ప్రజా జ్యోతి)**ఆదిలాబాద్ గ్రామీణ మండలం చాందా–టి గ్రామంలో ప్రధాన మంత్రి ఉపాధి సృష్టి కార్యక్రమం (పిఎం ఈ జి పి ) కింద ఏర్పాటు చేసిన 'సాయి వి నాయక ఇండస్ట్రీస్' యూనిట్ ను మంగళవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా ప్రారంభించారు. రిబ్బన్ కత్తిరించి పరిశ్రమను అధికారికంగా ప్రారంభించారు. పారిశ్రామికవేత్త రాజ్ కుమార్ ఆధ్వర్యంలో స్థాపించబడిన ఈ యూనిట్‌కు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రామ్ నగర్ శాఖ ఆర్థిక సహాయం అందించింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిరుద్యోగయు వత స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలని సూచించారు. పి ఎం ఈ జి పి వంటి కేంద్ర ప్రభుత్వ పథకాలు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకా శాలను విస్తరించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. యువత ఈ పథకాలను సద్వినియోగం చేసుకుని పారిశ్రా మిక రంగంలో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీజీబీ బ్రాంచ్ మేనేజర్ మధుసుధన్, సీనియర్ మేనేజర్ అరుణ్ కుమార్, ఇతర బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి పథకం మహిళలకు వరం

**: కలెక్టర్ హరిత**



**ఆసిఫాబాద్ మార్చి 31 ప్రజా జ్యోతి** జిల్లా కేంద్రంలో నిర్వహించిన మహాలక్ష్మి పథకం ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. హరిత మహిళలకు ఈ పథకం ఒక వరంగా మారిందని పేర్కొన్నారు. మంగళవారం ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు.ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం ద్వారా గత నెల 29వ తేదీ నాటికి జిల్లాలో మహిళలు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా సుమారు రూ.77 కోట్ల వరకు ఆదా చేసుకున్నారని తెలిపారు. ముఖ్యంగా చిన్న వ్యాపారాలు, వీధి వ్యాపారాలు చేసే మహిళలు ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకుని ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నారని చెప్పారు. ఇప్పటివరకు ఇంటి అవసరాల కోసం పురుషులే ఎక్కువగా బయటకు వెళ్లేవారని, కానీ ఇప్పుడు మహిళలే స్వయంగా వెళ్లి పనులు పూర్తి చేసుకుంటున్నారని ఆమె వివరించారు. ఈ పథకం ఇతర రాష్ట్రాలకు కూడా ఆదర్శంగా నిలుస్తుందని, వారు కూడా దీనిని అమలు చేసే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. అంతకుముందు జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ డేవిడ్, ఆర్డీవో లోకేశ్వర్ రావుతో కలిసి జిల్లా స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ఇండ్ల గణనను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు సూచనలు ఇచ్చారు.

## ఘనంగా బిసి సంక్షేమ అధి కారి ఆత్మీయ సన్మాన మహో త్సవం



**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 31, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా బీసీ సంక్షే మ, అభివృద్ధి అధికారిగా విశిష్ట సేవలందించిన కదారి రా జలింగు పదవీ విరమణ సందర్భంగా నిర్వహించిన "ఆత్మీయ సన్మాన మహోత్సవం" ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా ముఖ్య అతిథిగా పాల్గొని, రాజలింగు దంపతు లకు శాలువా, పుష్ప గుచ్చా లతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాజలింగు తన సేవా కాలంలో బీసీ వర్గాల అ భివృద్ధికి విశేషంగా కృషి చేసి, ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేసి ప్రజలకు చేరువ చేశారని ప్రశంసించారు. ఆయన నిబద్ధత, నిజాయితీ, ప్రజల పట్ల సేవాభావం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.పదవీ విరమణ అనంతరం కూడా సమాజ సేవలో కొనసాగాలని ఆకాంక్షిస్తూ, ఆయనకు శుభా కాంక్షలు తెలిపారు. కదారి రాజలింగు మాట్లాడుతూ, తన సేవా కాలంలో సహకరించిన ఉన్నతాధికారులు, సహచర సిబ్బంది, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, వివిధ శాఖల అధి కారులు, సిబ్బంది, స్నేహితులు, కుటుంబ సభ్యులు పాల్గొని రాజలింగు కి అభినందనలు తెలిపారు.

## సీఎం సభ స్థలాన్ని పరిశీలించిన ఆదిలాబాద్ డిసిసి అధ్యక్షు డు డా నరేష్ జాదవ్




**బజార్ హత్నూర్, మార్చి 31, (ప్రజా జ్యోతి)** ఈ నెల 6 న బజార్ హత్నూర్ మండలం పిప్రి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్య మం త్రి రేవంత్ రెడ్డి ఉ ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క పర్య టన సందర్భంగా సభా స్థలా న్ని పరిశీలించిన ఆదిలాబాద్ డిసిసి అధ్యక్షులు డా నరేష్ జాదవ్ ఉ బోత్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్, ఆయ నతోపాటు జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నరసయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏ లేటి అశ్విన్ రెడ్డి, ఇచ్చోడ మా ర్కెట్ చైర్మన్ కొమురం కోటేష్, జిల్లా సర్పంచుల ఫోరం అధ్య క్షులు ఆసిఫ్ ఖాన్, జిల్లా కాం గ్రెస్ ప్రధాన కార్యదర్శి మల్యా ల కరుణాకర్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి లోలపు పో శెట్టి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కా ర్యదర్శి లక్ష్మా రెడ్డి,ఇచ్చోడ మండల అధ్యక్షులు నారా యణ రెడ్డి, బద్దం పురుషోత్తం రెడ్డి గారు,బజార్ హత్నూర్ మండల అధ్యక్షులు జల్కెపాం దురంగ, బోథ్ మాజీ మార్కె ట్ చైర్మన్ మల్లెపూల సత్య నా రాయణ, బోథ్ నియోజకవర్గ మైనారిటీ చైర్మన్ ముస్తఫా, కాంగ్రెస్ నాయకులు కార్యకర్త లు ఉన్నారు.